Entered

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

ఏప్రిల్ 4, 2010



బతుకు 'ప్రియం'...
పొదుపు నయం!

హ్యాపీ బర్త్‌డే

(2010 ఏప్రిల్ 4 నుంచి 2010 ఏప్రిల్ 10 వరకు)

కె. అభినయ్
7సం॥, ఏప్రిల్-2003
అనురాధ-వెంకటేష్
సుందరయ్యనగర్-నెల్లూరు

లావణ్యలహరి
8సం॥, ఏప్రిల్-2002
లక్ష్మీనరసమ్మ-
మధుసూదన్

వేదశ్రీ
1సం॥, ఏప్రిల్-6
ఉమ-శ్రీనివాసరావు
శ్రీకాకుళం

బి. పవన్
ఏప్రిల్
జంగమ్మ-సామెల్
పెద్దతూండ్ల-రంగారెడ్డి

రామ్‌చరణ్
ఏప్రిల్-2008
సుజాత-మంగారావు
వెంకటాపురం-ఖమ్మం

ఆకాంక్ష-అక్షర
7సం॥, ఏప్రిల్-2007
రాణి-రఘు
ముధివెన్-మ॥నగర్

యజ్ఞశ్రీ
6సం॥,ఏప్రిల్-10
శిరీష-లక్ష్మయ్య
ఓంశాంతినగర్-కడప

రిఖిల్(చందు)
ఏప్రిల్-6
భారతి-శ్రీనివాసరావు
విశాఖపట్నం

ఎం. లౌక్యారావు
1సం॥,ఏప్రిల్-5
నాగమణి-శ్రీనివాసరావు
ఒంగోలు-ప్రకాశం

నవీనద
1సం॥, ఏప్రిల్-2009
తాడేపల్లి
గుంటూరు



ఆర్. నవీన్ చంద్
10సం॥, ఏప్రిల్-2000
అపర్ణ-లింగరాజు
భీమడోలు-ప॥గో

పవిత్ర
ఏప్రిల్
రాజేశ్వరి-సురేష్
రాఘవేంద్రనగర్-కర్నూల్

షణ్ముఖ
3సం॥,ఏప్రిల్-4
సుమలత-గిరిప్రసాద్
డోర్నకల్

ఎ. వసుధ
2సం॥,ఏప్రిల్-10
ద్రాక్షాయణి-సుబ్రమణ్యం
పెనుమూరు-చిత్తూరు

వి. అఖిల
6సం॥,ఏప్రిల్-5
శాంతమ్మ-దావీదు
పోల్కెపాడ్-మ॥నగర్

కథా నిలయం
ENTERED

మనలో మాట

'మనీ'పూదండలు

చూడ్డానికి చాలా సాదాసీదాగా కనిపిస్తాయి కానీ, దండలూ దండాలూ చాలా పదునైన ఆయుధాలు. పురాతన కాలం నుంచి అవి మనిషిని వెన్నంటే సాగుతున్నాయి. పూర్వపు 'స్వయంవరం'లో పూలదండ కోసం ఎంతోమంది వీరుల మెడలు ఎదురుచూసేవి. వీరులకు, పండితులకు పూలమాల గొప్ప గౌరవ చిహ్నం. పూలహారం అలంకరించిన భుజాలు ఎప్పటికన్నా అరంగుళం పొంగుతాయి. ఆ సమయంలో దేనికైనా అవుననే తప్ప కాదనే సమాధానం రాదు. అది దండమహిమే తప్ప తన మహిమ కాదు. ఈ దండల 'మహత్యం' మనిషికి మొదటినుంచీ తెలుసు కాబట్టే- దానినెప్పుడూ గొప్ప ఆయుధంగానే వాడతాడు. దేవుడి విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి, దేవుడు ఎంత గొప్పవాడో దండకంతోనో, సహస్ర నామాలతోనో వర్ణించి- ఆ తరువాత తన కోర్కెల చిట్టా విప్పతాడు. ఇంతని అంతని పొగిడాక మనిషే 'కాదూ లేదూ' అనే మాటెత్తడు. పాపం.. నోరు లేని దేవుడు ఇంకేం చేస్తాడు!

ఆధునిక కాలంలో అడిగినవన్నీ ఇచ్చే, కనీసం హామీ ఇచ్చే అవకాశం అధికారంలో ఉన్న రాజకీయ నాయకుడికి వచ్చింది. అందుకనే అధికార నాయకుడికి తిరుపతి వెంకన్న కన్నా ఎక్కువ దండలూ దండాలూ జమవుతాయి. పని జరిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ దండాన్ని, దండనూ ఆశ్రయిస్తారు. ఆ కారణం చేతనే మంత్రుల ఇంటి దగ్గర్లో పూలమ్ముకునేవాడు నాలుగు రాళ్లు వెనకేసుకోగలుగుతాడు.

అయితే, రాన్రానూ ఈ పరిస్థితిలో మార్పు వస్తోంది.

దండాలు సర్వసాధారణం అయిపోయాయి. దండలూ విలువ లేనివిగా మారిపోతున్నాయి. *'పూలమాలలేల, వడలి వాడిపోవు/ కరుణశ్రీ కూడా కలత చెందు'* అని బాధ పడుతున్న వాళ్ల సంఖ్య పెరుగుతోంది. పూలమాలల వల్ల ఒరిగేదేమిటి? ఒనకూడేదేమిటి? అన్న ప్రాక్టికల్ థింకింగ్ కూడా సుడులు తిరుగుతోంది. ఈ చింతనలోంచి ఉత్తర ప్రదేశ్‌లో మేడమ్ మాయావతి ఓ చిట్కా రాబట్టారు. అభిమానానికి ఖరీదు కట్టే అవకాశం నోట్ల దండలతోనే సాధ్యమవుతుందని ప్రవచించారు. కరెన్సీ నోట్ల సైజును బట్టే అమ్మ వారి కృప! మనీ మహత్యం తెలిసిన 'ప్రాయోజితులు' వేయినోట్లతో నేతలను అలంకరించటం మొదలెట్టారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాను కూడా కొంతమంది 'కార్యసాధకులు' కరెన్సీ మాలలతో ముంచెత్తారు. పూలు చేయలేని పనులను 'వేలు' చేయగలవన్న అనుభవంతోనే వాళ్లీ సత్కారం చేసి ఉండవచ్చు! చాలామంది నేతలు ఇది తమకు 'విలువైన' 'మని'యాదగా భావించవచ్చు. కొద్దిరోజుల్లో ఈ అభిమాన'ధనం' దేశమంతటా విస్తరించవచ్చు.

గౌరవం ఇలా ఖరీదై పరిఢవిల్లితే- సామాన్యుడి దండమూ, దండా చెల్లని చిల్లుపెంకులైపోతాయి. మనీపూదండలతో మన ప్రజాస్వామ్యానికి కలిగే హానిని నిలువరించాలి. అలా నిలువరించే వీరులకు మనం మల్లెపూదండలతో జేజేలు పలకాలి!

★

ఈ సంచికలో....

టపా	...	2
రుచి	...	3
కవిత్వమ్	...	6
నవ్వుల్ పువ్వుల్	...	7
సీరియల్	...	8
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
విజ్ఞాన వీచిక	...	17
కథ	...	18
చల్లచల్లగా	...	20
హ్యాపీ కాదు టోపీ మీల్స్	...	21
కొత్త పుస్తకాలు	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4

విప్లవ వైతాళికుని విస్తార పఠనం

కళ ... 10

చూపున్న రాగం శృతిబద్ధ భావం

చూద్దామా ... 22

మంచుకొండల మధ్య



చక్కటి కవర్

నేడు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య నీరు. దాని గురించి మార్చి 21 ఆదివారం అనుబంధం అట్టమీదికథలో చక్కగా వివరించారు. నీటికి అన్ని వర్గాల ప్రజలూ కటకటలాడుతున్నారు. మహిళలు నీటి కోసం మైళ్లదూరం నడుస్తున్నారు. ఈ నెల 22వ తేదీన ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ప్రజలు నీటి విషయంలో పొదుపు చర్యలు పాటించవలసి వుంది. పాలక వర్గాలకు ముందు చూపు లేకపోవడం నీటి సమస్యకు కారణం. చెరువులను కాపాడుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. నీరు వ్యాపార ముడి సరుకుగా మారింది.

టి.శ్రీరామమూర్తి,
గాజువాక, విశాఖ.

మనస్తత్వాలను చిత్రించిన కథ

మార్చి 21 సంచికలో 'అట్టమీది కథ' ద్వారా నీటి సమస్యపై సవివరమైన వ్యాసం అందించారు. దీనిపై దూరదృష్టితో కూడిన ప్రభుత్వ విధానాలు అవసరం. లేకుంటే వాణిజ్యం పేరుతో జరిగే మోసాలను నివారించలేము. ఇటీవలే పైరసీపై తెలుగు చిత్రసీమ ఆవేదన వ్యక్తం చేసిన తరుణంలో పైరసీ పీడపై వ్యాసం చాలా విషయాలను వ్యక్తం చేసింది. ఎంతో లోతుకు వెళ్లనుకున్న ఈ సమస్యపై మంచి అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. కథ 'అధికారులు - పనివాళ్లు' ద్వారా మనస్తత్వాలను చక్కగా చిత్రీకరించారు. కవితలు 'మండుటెండగా', 'మసకేసిన మందహాసం' బాగున్నాయి. హిమగిరి సొగసులు ఫొటోలు అద్భుతంగా వున్నాయి.

శేషాచార్యులు, భరత్‌నగర్,
హైదరాబాద్.

నీటికోసం ప్రాణాలు వదలాలా!

మార్చి 21 ఆదివారం అనుబంధంలో అట్టమీది కథ 'ప్రాణ జల ప్రపంచ వల' చదివాం. తద్వారా మానవ మనుగడకు ప్రధానమైన నీటి గురించి, నీటిని అందించడంలో ప్రభుత్వాల వైఫల్యం గురించి తెలుసుకున్నాం. 1987లో బొలీవియాలో ఎల్ ఆల్టో లాపాజ్ నగరాల నీటి పారుదలను ప్రైవేటీకరించి అగువాస్ డెల్ ఇల్లిమానీ కంపెనీని అప్పగించడం విశేషం. నీటి కోసం యుద్ధాలు జరగడం, అందులో 17 ఏళ్ల బాలుడు విక్టర్ మరణించడం బాధాకరం. చాలా దేశాలు నీటికోసం విలవిలలాడడం చూస్తుంటే రాబోయే కాలంలో నీటికోసం మరణిస్తారా అనిపిస్తుంది. మనదేశంలో కూడా ప్రైవేటుగా నీటిని విక్రయించడం, పాకెట్లలోనూ, బాటిళ్లలోనూ నీటిని విక్రయించి సొమ్ముచేసుకోవడం అందరికీ తెలిసిందే. నీళ్ల నిజాలు గురించి సమగ్రంగా వివరించారు.

కామిడి సతీష్‌రెడ్డి,
పరకాల, వరంగల్.

అలరించింది

ఈ వారం సంచికలో కవర్‌స్టోరీ 'ప్రాణ జల ప్రపంచ వల' వ్యాసం బాగా అలరించింది. గంగ, సింధు, కృష్ణ, గోదావరి వంటి జీవనదులు, యమున, సరస్వతి వంటి ఉపనదులు ఎన్ని వున్నా నదుల సంధానం నేటికీ జరగక ఈ 21వ శతాబ్దంలో కూడా సకల జీవులకు ఆధారమైన నీరు లభ్యం కాకపోవడం, నీళ్లకోసం కటకట విచారకరం. ఏనాటికి తీరుతుందో ఈ నీటి కొరత.

ఆచార్య నూతి నారాయణరావు,
గడ్డిఅన్నారం, హైదరాబాద్.

మొఘల్ గార్డెన్స్ మనోహరం

ఆదివారం ప్రజాశక్తిలో ప్రచురించిన వ్యాసం 'ప్రాణ జల ప్రపంచ వల' చాలా ఆసక్తికరంగా వుంది. సర్వ జీవాలకు ప్రాణాధారం జలం. ప్రపంచ పటంలో మూడు వంతులు నీరు వున్నా నీటి కోసం యుద్ధాలు జరగటం అంటే ఆశ్చర్యం కలుగుతుంది. నీటి యుద్ధాలు వద్దు. నీటి పొదుపు ముద్దు. నీరు అందరి సొత్తు. నీటిని ప్రైవేటీకరించడం నేరం. నీరు ప్రకృతి వరం. అందువల్ల నీటి రక్షణ తక్షణ కర్తవ్యం. నీటికి వలవేయడం నేరం. చిత్ర పరిశ్రమకు గొడ్డలి పెట్టు పైరసీ. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం చట్టం తీసుకురావాలి. అప్పుడే చిత్ర పరిశ్రమ నిలబడుతుంది. కోట్లు ఖర్చుపెట్టి, వందల మంది టెక్నీషియన్లు రాత్రీ పగలు దేశ విదేశాలలో నెలల తరబడి చిత్రాలు నిర్మిస్తే, బజారులో మూడు సినిమాల డీవీడీని పది రూపాయలకు అమ్ముతున్నారు. ఇది చాలా విచిత్రంగా వుంది. దీనిని అందరూ ఖండించాలి. అప్పుడే వినోదాన్నందించే చిత్రాలు విషాదంగా మారకుండా వుంటాయి. 'మొఘల్ గార్డెన్స్' సుందరంగా వుంది. భారత రాష్ట్రపతులు తిరుగాడిన ఆ ప్రదేశం ఒక సుందర లోకం. అక్కడ వింత అనుభూతి కలుగుతుంది. హిమగిరి సొగసులు మురిపించును ప్రతి ఒక్కరి మనసులు. దేవతలు నివసించగల ఈ ప్రదేశం గొప్ప పుణ్యస్థలం. ఆ మంచు తుమ్మెర జల్లుల్లో అందరూ తడిచి తరించాలి. అప్పుడే జీవితం ధన్యమవుతుంది.

డి.వై.రాజు, గణపవరం,
గుంటూరు.



న్యాయ సలహాలు బాగున్నాయి

మార్చి 21 స్నేహ అట్టమీది కథగా డా॥విజయ్ గారందించిన 'ప్రాణ జల ప్రపంచ వల', నీళ్ల-నిజాలు పట్ల అవగాహన కలిగించింది. రంగుల చిత్రాలలో 'హిమగిరి సొగసులు' ఆహ్లాదాన్ని కలిగించాయి. ఆశారాజు "మండుటెండగా..." కవిత ఎంతో ఆర్ద్రంగా ఉండి హృదయాన్ని కదిలించింది. అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు, ఆస్తి పంపకాల సమస్యల పరిష్కారాలతో 'సలహాలు' చాలా ఉపయుక్తంగా వున్నాయి. 'సినిమా కబుర్లు' ద్వారా పైరసీ భూతాన్ని సంయమనంతో అందించారు. దాన్ని సక్రమంగా ఎదుర్కొనకపోతే రేపు సినీ పరిశ్రమ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. మణిదీప్ వివరించిన కొబ్బరిబోండాం కబుర్లలో బాగా లేత బోండాలు ఎంత మేలు చేస్తాయో, ముదురువి అంత చెరుపు చేస్తాయని గ్రహించాం. మొఘల్ గార్డెన్స్ ప్రత్యక్ష సందర్శనానుభూతిని కలిగింపజేశాయి. 'మనలో మాట' నిజమేనండోయ్.... బాబాలు రాజ్యాలేలితే, భోగమయం, జగమాయమయం కాక ఇంకేముంటుంది మరి?!.

నేమాన సుభాష్‌చంద్రబోస్,
ఇలిసిపురం, శ్రీకాకుళం.

★

ఆరెంజ్ స్క్వాష్

కావలసిన పదార్థాలు

కమలా పళ్ల రసం - 1 లీటర్
చక్కెర - 1 1/2 కేజీ, నీళ్లు - 1 1/4 లీటరు
సిట్రిక్ ఆసిడ్ - 60 గ్రా లేదా నిమ్మరసం - 1 కప్పు
పొటాషియమ్ మెటాబైసల్ఫేట్ (ప్రిజర్వేటివ్) - పావు టేబుల్ స్పూన్‌కి కొంచెం ఎక్కువ

తయారుచేసే పద్ధతి

కమలాపళ్లని శుభ్రంగా కడిగి తడి ఆరనివ్వాలి. తర్వాత మధ్యకు కోయాలి. పళ్లరసం తీసేదానితో రసాన్ని పిండి వడకట్టాలి. నీళ్లను మరగనిచ్చి చక్కెర కలిపి కరిగేవరకు గరిటతో తిప్పాలి. చల్లారిన తరువాత దానిలో పొటాషియమ్ మెటాబైసల్ఫేట్, వడగట్టిన రసం, ఆరెంజ్ కలర్, ఎస్సెన్సులను చేర్చి గరిటెతో కలియదిప్పాలి. ఇప్పుడు సీసాల్లో నింపుకోడానికి ఆరెంజ్ స్క్వాష్ రెడీ.



మేంగో స్క్వాష్

కావలసిన పదార్థాలు

మామిడిపళ్ల గుజ్జు - 1 కేజీ,
నీళ్లు - 1 లీటర్
చక్కెర - 1 కేజీ
సిట్రిక్ ఆసిడ్ - 30 గ్రాములు లేదా
నిమ్మరసం - అరకప్పు
పసుపు రంగు
పొటాషియమ్ మెటాబైసల్ఫేట్ - పావు టేబుల్ స్పూన్‌కి కొంచెం ఎక్కువ



తయారుచేసే పద్ధతి

బాగా పండిన మామిడి పళ్లను శుభ్రంగా కడిగి తడి ఆరనివ్వాలి. ఆరిన పళ్లను పొడిబట్టతో తుడిచి గుజ్జు తీసుకుని వడపోసి పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత నీళ్లను మరగనిచ్చి చక్కెర కలిపి చల్లారాక పొటాషియమ్ మెటాబైసల్ఫేట్, పళ్లగుజ్జు, నిమ్మరసం కానీ సిట్రిక్ ఆసిడ్ కానీ చేర్చి బాగా కలపాలి. ఇలా తయారైన మామిడిపళ్ల రసాన్ని శుభ్రమైన సీసాల్లోకి నింపుకుని జాగ్రత్త చేసుకోవాలి.

నిల్వ వుంచేప్పుడు...

పళ్లరసాల్ని నిల్వ వుంచడంలో శ్రద్ధ తీసుకుంటే చాలారోజులు తాజాగా వుంటాయి. ఎసెన్సు, ప్రిజర్వేటివ్‌లు, రంగులు బేకరీలలోనూ, కిరాణా షాపుల్లోనూ దొరుకుతాయి. తీసుకోవలసిన జాగ్రత్తలు :

రసాల్ని నిల్వ వుంచే బాటిల్స్ విషయంలో శ్రద్ధ వహించాలి. సీసాల్ని శుభ్రంగా కడిగి వేడినీళ్లలో వేసి ఉడకబెట్టాలి.

బాటిల్స్‌లో రసం పూర్తిగా నింపకుండా రెండు మూడు అంగుళాలు ఖాళీ వుంచాలి.

సీసాల్లోకి గాలి చొరబడకుండా మూతల్ని గట్టిగా బిగించిపెట్టాలి.

పళ్లరసం నీళ్లలో కలపడానికి ముందు సీసాను బాగా కుదపాలి.

ఒక ఔన్సు రసానికి ఐదారు ఔన్సుల నీళ్లు కలిపితే రుచికరమైన పళ్లరసం తయారవుతుంది.

పళ్లరసాల తయారీకి ఉపయోగించే రంగులు అవసరమనిపిస్తేనే వాడుకోవాలి.

గ్రేప్ జ్యూస్

కావలసిన పదార్థాలు

ద్రాక్షపళ్లు - 1 కేజీ
చక్కెర - 1 1/2 కేజీ
నీళ్లు - 600 మి.లీ
సోడియమ్ బెంజోయేట్ (ప్రిజర్వేటివ్) - పావు టేబుల్ స్పూన్‌కి కొంచెం ఎక్కువ
వింటో లేదా ద్రాక్షరంగు - సరిపడేంత ఎస్సెన్స్

తయారుచేసే పద్ధతి

ద్రాక్షపళ్లను శుభ్రంగా కడిగి తడి ఆరనివ్వాలి. ఈ పళ్లను వెడల్పాటి గిన్నెలోకి తీసుకుని అరకప్పు నీళ్లుపోసి స్టవ్వుమీద వుంచి మెత్తగా అయ్యేవరకు ఉడకనివ్వాలి. ఈ చిక్కటి రసాన్ని వడగట్టి, కదపకుండా రంగు తేలేవరకు వుంచాలి. ఆ తర్వాత మళ్లా వడగట్టి పక్కన వుంచుకోవాలి. 600మి.లీ నీళ్లను మరగబెట్టి చక్కెరవేసి కరిగేవరకు కలిపి చల్లారనివ్వాలి. చల్లారిన తరువాత దానిలో సోడియమ్ బెంజోయేట్, వడగట్టిన పళ్లరసం చేర్చి అన్నీ కలిసేలా గరిటతో తిప్పాలి. ఆ తర్వాత ఈ రసాన్ని సీసాల్లోకి తీసి వుంచుకోవాలి.

లెమన్ స్క్వాష్



కావలసిన పదార్థాలు

నిమ్మరసం - 1 లీటర్
చక్కెర - 2 కేజీలు
నీళ్లు - 1 1/2 లీటరు
పొటాషియమ్ మెటాబైసల్ఫేట్ (ప్రిజర్వేటివ్) - పావు టేబుల్ స్పూన్‌కి కొంచెం ఎక్కువ
పసుపురంగు

తయారుచేసే పద్ధతి

నిమ్మపళ్లను శుభ్రంగా కడిగి స్టీలు కత్తితో రెండు భాగాలు చేయాలి. వాటి రసం తీసి సన్నటి బట్టతో వడపోయాలి. నీటిని మరగనిచ్చి చక్కెర వేసి కరిగే వరకూ బాగా కలిపి చల్లారనివ్వాలి. పొటాషియమ్ మెటాబైసల్ఫేట్‌ని ముందు కొద్దిగా చల్లటి నీళ్లలో తీసుకుని కరగబెట్టి ఈ చక్కెర ద్రావకంలో కలపాలి. ఈ మిశ్రమంలో కలర్, నిమ్మరసం చేర్చి గరిటతో బాగా తిప్పితే ఇక నిమ్మరసం తయారైనట్టే.

స్ఫూర్తి

- లెనిన్

విప్లవ వైతాళికుని విస్తార పఠనం

లెనిన్ (వ్లదిమీర్ ఇల్యీచ్ లెనిన్) చాలా కాలాన్ని గ్రంథాలయాల్లో గడిపాడు. సమారలో ఉంటున్నప్పుడు స్థానిక గ్రంథాలయం నుండి అనేక పుస్తకాలు అరువు తెచ్చుకుంటూండేవాడు. తర్వాత సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని పబ్లిక్ గ్రంథాలయంలో రోజుల కొద్దీ గడిపేవాడు. ఫ్రీ ఎకనామిక్ సొసైటీ వారి గ్రంథాలయం నుండీ యింకా అనేక యితర సంస్థల నుండీ పుస్తకాలను అరువు తెచ్చుకొనేవాడు. జైల్లో వున్నప్పుడు కూడా అతని సోదరి అతనికి గ్రంథాలయాలనుండి పుస్తకాలు తీసుకువెళ్లి ఇస్తుండేది. ఈ పుస్తకాల నుండి అతను విస్తారంగా నోట్సు రాసుకునేవాడు. లెనిన్ "రచనలు" (రెండవ కూర్పు) మూడో సంపుటిలో ఒక నోటు వుంది. "రష్యాలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి" రచనలో అతడు ఎంతలేదన్నా 583 పుస్తకాలని సంప్రదించినట్టు అందులో వుంది. ఈ పుస్తకాల పేర్లను కూడా "రష్యాలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి"లో పేర్కొన్నాడు. ఆ గ్రంథాలను చదవడంవల్ల అతడు "రష్యాలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి" వంటి మౌలికమైన గ్రంథాన్ని రాసే అవకాశమే కాకుండా, పారిశ్రామిక కార్మికుల, రైతుల జీవితాన్నీ, శ్రమనూ క్షుణ్ణంగా అర్థం చేసుకోవడానికి కూడా అవకాశం కలిగింది.

ఇల్యీచ్ విదేశాలలో వున్నప్పుడు పబ్లిక్ గ్రంథాలయాలను మరీ విరివిగా ఉపయోగించుకున్నాడు. అతనికి విదేశభాషలు వచ్చు. ఆ భాషల్లో అనేక పుస్తకాలు చదివాడు. అతడు ఈ పుస్తకాలను ఎన్నడూ కొనగలిగేవాడు కాదు. ఎందువల్లనంటే విదేశప్రవాస జీవితాన్ని గడుపుతున్నాడేమో ప్రతి దమ్మిడీ కూడా అతనికి అమూల్యమైనదే. "బంధువులకు లేఖలు" అనే గ్రంథాన్ని ఒకసారి చదివితే చాలు, అతడు గ్రంథాలయాలకు ఎటువంటి ప్రాముఖ్యత ఒసగినదీ మనకొక అభిప్రాయం ఏర్పడుతుంది.

అతడు యిక రెండు రోజుల్లో మరణిస్తాడనగా జాక్ లండన్ రాసిన "ప్రాణంపై ప్రీతి" అనే కథను చదివి వినిపించాను - ఆ పుస్తకం యిప్పుడు అతని గదిలో బల్లమీద వుంది. ఇది చాలా శక్తివంతమైన కథ. నిర్మానుష్యంగా వున్న మంచు ఎడారి. అదివరకెన్నడూ అక్కడ మానవుడు అడుగుపెట్టలేదు. అక్కడ ఒక మనిషి బాగా జబ్బుబడిపోయి ఆకలితో మరణిస్తూ ఒక నదిమీది వారధిస్తంభం దగ్గరకు ఎలాగో వెళ్తాడు. అతని బలం ఉడిగిపోతోంది.

అతడు 1895లో సెయింట్ పీటర్స్‌బర్గ్ జైల్లో మూడు వారాలున్న తర్వాత గ్రంథాలయాలనుండి పుస్తకాలు తెప్పించుకొనే ఏర్పాటుచేసుకున్నాడు. జైలు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవడమే కాకుండా బయటి నుండి కూడా పుస్తకాలు తెప్పించుకునేవాడు.

ఉత్తరాలుగానీ, వార్తాపత్రికలుగానీ పదమూడో రోజుకుగాని అందనటువంటి తన ప్రవాసస్థలమైన షూషెన్‌స్కొయె గ్రామానికి వచ్చిన తర్వాత ఇల్యీచ్, సైబీరియాలో ఎక్కడో మారుమూలనున్న గ్రామానికి మాస్కో నుండి గ్రంథాలు తెప్పించుకునే ఏర్పాటు చేసుకున్నాడు.

1898 సెప్టెంబర్ నెలలో దంతచికిత్సకోసం క్రస్నోయార్స్క్‌కు వెళ్లేందుకు ఇల్యీచ్‌కి అనుమతిని ఇచ్చారు. ఈ అవకాశం కలిగినందుకు అతని ఆనందానికి మేరలేకపోయింది. స్థానిక గ్రంథాలయాన్ని ఉపయోగించుకొనేందుకు అతడు ఒక పథకం వేసుకున్నాడు.

విదేశాలకు ప్రవాసం వెళ్లినప్పుడు అతడు తన కాలాన్ని ఎక్కువగా గ్రంథాలయాల్లో గడపేవాడు. కాని ఈ విషయం అతడు తన కుటుంబానికి రాసిన లేఖలలో అస్పష్టంగా ప్రతిబింబిస్తుంది.

1902 – 1903లో మేం లండన్‌లో వున్నప్పుడు ఇల్యీచ్ సగం కాలాన్ని బ్రిటిష్ మ్యూజియంలోనే గడిపాడు. ఆ మ్యూజియంలో ప్రపంచంలోకల్లా అత్యంత భాగ్యవంతమైన గ్రంథాలయం ఉంది. అక్కడ పుస్తకాలను చదువరులకు అందించే విధానం చాలా అద్భుతమైనటువంటిది. అతడు తరచూ పబ్లిక్ గ్రంథాలయాల పఠనమందిరాలకు కూడా వెళ్తూండేవాడు. ఆ విషయాన్ని 1902 సెప్టెంబరు 27వ తేదీన తన తల్లికి రాసిన ఉత్తరాన్నిబట్టి తెలుసుకోవచ్చు.

లండన్‌లో అనేక పఠనమందిరాలు వున్నాయి – వీధిలోనుండే నేరుగా ఆ గదుల్లోకి వెళ్లవచ్చు. అక్కడ కుర్చీలు కూడా వుండవు. చదువుకోను స్టాండులు ఉన్నాయి. వార్తాపత్రికలు కొక్కేలకు వ్రేలాడుతూ ఉన్నాయి. లోపలికి వెళ్లిన తర్వాత కొక్కెంనుండి పత్రికను తీసుకుంటావు. చదివేసిన తర్వాత మళ్లీ దానిని అక్కడ తగిలించేస్తావు. ఈ పఠనమందిరాలు చాలా సదుపాయంగా ఉన్నాయి. రోజూ అనేకమంది యీ పఠనమందిరాలకు వచ్చిపోతుంటారు.

మా రెండవ విదేశప్రవాస కాలంలో, అనగా తత్వశాస్త్ర ప్రశ్నపై వచ్చిన తగాదాల కాలంలో, ఇల్యీచ్ "భౌతికవాదమూ, ప్రత్యక్షానుభవయుత విమర్శనవాదము" అనే గ్రంథాన్ని రాయడంలో క్షణం తీరికలేకుండా ఉంటున్న రోజుల్లో బ్రిటిష్ మ్యూజియంలో ఒక నెల ప్రత్యేకంగా అధ్యయనం చేసేందుకని 1908 మేలో జనీవా నుండి లండన్‌కు వెళ్లాడు.

మేం 1903లో జనీవాకు వచ్చాం. అక్కడ పగళ్లన్నీ "పఠన సమాజం"**(Societe de Lecture)** వారి గ్రంథాలయంలో గడుపుతూండేవాడు. అధ్యయనం కొరకు ఆదర్శవంతమైన పరిస్థితులున్నట్టి బ్రహ్మాండమైన గ్రంథాలయం ఇది – అనేక ఫ్రెంచి, జర్మన్, ఇంగ్లీషు వార్తాపత్రికలకూ, మాసపత్రికలకూ ఈ గ్రంథాలయం చందాలుకట్టి తెప్పించుతుంది.

పారిస్‌లో ఉంటున్నప్పుడు ఇల్యీచ్ తరచూ ముఖ్యంగా "నేషనల్ గ్రంథాలయం" **Bibliotheque Nationale**కు వెళ్తుండేవాడు.

1916 అక్టోబర్ 9వ తేదీన మరీయకు రాసిన ఉత్తరంలో ఈ గ్రంథాలయాలను గురించి ప్రస్తావించాడు : "జ్యూరిచ్‌లోని గ్రంథాలయాలు చాలా మంచివి. ఇక్కడ పనిచేసుకోవడానికి మంచి సదుపాయాలున్నాయి".

ఇల్యీచ్ విజ్ఞానశాస్త్రం యెడల యెక్కువ అభిరుచిగల వ్యక్తి అనీ, అయితే ప్రత్యేకంగా నవలనుగానీ పద్యాన్నిగాన్నీ ఎన్నడూ చదవలేదనీ నన్ను మొట్టమొదటి సారిగా ఇల్యీచ్‌తో పరిచయం చేసిన క్రామేడ్ నాతో చెప్పాడు. ఇది నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఎందుకంటే నేను యుక్తవయస్సులో వున్నప్పుడు మహాకావ్యాలన్నీ చదివాను.

ఇల్యీచ్‌తో కలిసి కొన్నాళ్ళు పని చేసిన తర్వాత ... అతడు ప్రజల మనస్తత్వాలను ఏ విధంగా కనిపెట్టేవాడో, ప్రజలనూ ప్రజల జీవితాన్నీ ఎంత సన్నిహితంగా అధ్యయనం చేసేవాడో నేను

తెలుసుకున్నాను. ప్రజలజీవితాన్ని తెలిపే పుస్తకాన్ని ఎన్నడూ చదవనటువంటి వ్యక్తి ప్రతిమను యీ సజీవి ఇల్యీచ్ తొలగించివేశాడు.

జీవితంలో తలయెత్తిన అనేక క్లిష్ట సమస్యలవల్ల మేం విషయాన్ని చర్చించడం పడలేదు. కాని ఆ తర్వాత మేం ఈ సైబీరియా ప్రవాసంలో వున్నప్పుడు నాలాగే మహాకావ్యాలన్నీ కూడా ఇల్యీచ్‌కు తెలుసుననీ, అతడు వాటిని, ఎంతో ఇష్టపడతాడనీ, అందుకు తార్కాణం తుర్గేనెవ్ రచనను చదవడమేననీ (అనేకసార్లు) నేను తెలుసుకున్నాను. నేను సైబీరియాకు వెళ్లినప్పుడు నా వెంట పుష్కిన్, లేర్మొన్‌తొవ్, నెక్రాసొవ్‌ల పుస్తకాలను పట్టుకెళ్లాను. వాటిని ఇల్యీచ్ తన మంచంవద్ద హేగెల్ పుస్తకం పక్కనే వుంచాడు. సాయంత్రం వాటిని మళ్లీమళ్లీ చదివేవాడు. అతనికి ప్రియమైన కవి పుష్కిన్. ఇల్యీచ్‌కి నచ్చేది కేవలం శైలి మాత్రమే కాదు. ఉదాహరణకు చెర్నిషేవ్‌స్కి రాసిన "ఏమి చెయ్యాలి?" అన్న గ్రంథం. శైలి మరీ పేలవంగా వున్నప్పటికీ కూడా ఇల్యీచ్‌కి యీ పుస్తకమంటే ప్రాణం. అతడు యీ గ్రంథాన్ని ఎంతో శ్రద్ధతో చదువుతూ అందులోవున్న అతిచక్కని అంశాలను గుర్తు పెట్టుతూ వుండడం చూసి నేను ఆశ్చర్యపోయాను.

చెర్నిషేవ్‌స్కి యొక్క మూర్తి యావత్తూ అతనికి ప్రియతమంగా వుండేది. అతని సైబీరియన్ ఆల్బంలో యీ రచయిత ఫొటోలు రెండు వున్నాయి. ఒక ఫొటోమీద అతడు రచయిత జనన మరణాల తేదీలను రాశాడు. ఈ ఆల్బంలో ఏమిల్ జోలా, రష్యన్ రచయితలు గేర్‌త్సెన్, పీసరెవ్‌ల ఫొటోలు కూడా వున్నాయి.

ప్రవాసం నుండి మాస్కోకు తిరిగి వచ్చిన తర్వాత ఇల్యీచ్ **"Der Kutscher Hanschel"**("గుర్రబ్బండివాడు హేన్‌షెల్") అనే నాటకాన్ని చూసేందుకు థియేటరుకు వెళ్లాడు. ఆ నాటకం అతనికి బాగా నచ్చిందని ఆ తర్వాత చెప్పాడు.

మ్యూనిచ్‌లో వున్నప్పుడు అతనికి నచ్చిన పుస్తకాల్లో గెర్‌హార్డ్ రాసిన **"Bei Mama"**("అమ్మ దగ్గర"), పొలెన్జ్ రాసిన **"Buttnerbauer"** ("పీపాలుచేసే వడ్రంగి") వున్నాయని నాకు జ్ఞాపకం.

ఆ తర్వాత మేం రెండోసారి పారిస్‌కు వలస వెళ్లినప్పుడు 1848 సంవత్సర విప్లవంపై రాసిన విక్టర్ హ్యూగో **"Chatiments"** ("శిక్షలు") కావ్యాన్ని చదవడమంటే ఎంతో సరదా పడేవాడు ఇల్యీచ్. హ్యూగో ఈ కావ్యాన్ని విదేశాలలో వున్నప్పుడు రాశాడు. వాటి ప్రతులను ఫ్రాన్స్‌లోకి రహస్యంగా తీసుకురావలసి వచ్చింది. ఈ పద్యాలు ఎంత సహజాడంబరతతో నిండి వున్నప్పటికీ కూడా వాటిలోని విప్లవ వాయువులను ప్రతి వ్యక్తీ పసికట్టవచ్చు. ఇల్యీచ్ తరచూ కాఫీ హోటళ్లకూ, పారిస్‌నగర పరిసరాలలో వున్న నాటకశాలలకూ విప్లవ గీతాలను వినేందుకూ వెళ్లేవాడు.

ఆ తర్వాత యుద్ధకాలంలో బార్‌బుస్ రాసిన **Le feu**("అగ్ని") గ్రంథం ఇల్యీచ్‌ని ఆకర్షించింది. అతడు దానిని ఎంతో ప్రధానమైన గ్రంథంగా పరిగణించాడు. ఆ పుస్తకం తన మనస్థితితో ఏకీభవిస్తున్నట్టు భావించాడు.

మేం అరుదుగా వెళ్లినప్పుడు నాటకం చప్పగా వున్నా, నటులు బాగా నటించకపోయినా ఇల్యీచ్ చికాకుపడిపోయేవాడు. సాధారణంగా మొదటి అంకం అయిపోయిన తర్వాత మేం హాలునుండి వెళ్లిపోయేవాళ్లం. ఇతర కామ్రేడ్లు మమ్మల్ని చూసి నవ్వుకునేవారు. మీరు డబ్బు ఎందుకు దండగపెట్టారు అని అడిగేవారు.

అతనిని ప్రశ్నల వర్షంతో ముంచెత్తేవారు. అతడు చిరునవ్వు నవ్వుతూ వాళ్ల ప్రశ్నలకు సమాధానం యివ్వకుండా తప్పించుకుంటూ వాళ్లనే ఎదురు ప్రశ్నలు వేశాడు : "మీరేం చదువుతున్నారు? పుష్కిన్‌ను చదువుతారా?" – "లేదు లేదు," అని ఎవరో అన్నారు. "ఎంతైనా అతడు బూర్జువాయే. మయకోవ్‌స్కిని చదువుతాం." ఇల్యీచ్ నవ్వాడు. "నా అభిప్రాయంలో పుష్కిన్‌ను చదవడమే ఎక్కువ మెరుగు అనుకుంటాను," అని అన్నాడు ఇల్యీచ్. ఈ సంఘటన తర్వాత ఇల్యీచ్ మయకోవ్‌స్కి విషయంలో యిదివరకటికంటే ఎక్కువ అనుకూలమైన అభిప్రాయాన్ని ఏర్పరచుకున్నాడు. ఈ కవి పేరు ఎప్పుడు ప్రస్తావనకు వచ్చినా జీవంతోనూ, ఆనందంతోనూ నిండిపోయి సోవియట్ విధానం కొరకు ప్రాణాలను యివ్వడానికి సంసిద్ధంగా వున్న యువ కళావిద్యార్థులను జ్ఞాపకం చేసుకొనేవాడు ఇల్యీచ్. ఆ యువకులు తమ్ము తాము వ్యక్తపరచుకునేందుకు ఆధునిక భాషలో మాటలు దొరకక అస్పష్టమైన మయకోవ్‌స్కి కవితలో సమాధానాన్ని వెతికేవారు. ఏమైతేనేం ఆ తర్వాత సోవియట్ బ్యూరో క్రాటిజాన్ని గేలి చేస్తూ మయకోవ్‌స్కి రాసిన పద్యాన్ని ఇల్యీచ్ ఒకసారి మెచ్చుకున్నాడు. ఆ రోజుల్లో వెలువడిన పుస్తకాల్లో ఎరెన్‌బూర్గ్ రాసిన యుద్ధ నవల ఇల్యీచ్‌ని బాగా ఉత్సాహపరచింది.

ఒకసారి మేం "ప్రళయం"ను చూశాం. ఈ నాటకం ఇల్యీచ్‌కు బాగా నచ్చింది. ఆ మర్నాడు మేం గోర్కీ రాసిన "పాతాళ లోతులు" నాటకాన్ని చూశాం. లండన్ పార్టీ కాంగ్రెస్‌లో సన్నిహితంగా పరిచయమైన గోర్కీ అంటే ఇల్యీచ్‌కు బాగా యిష్టమైంది. గోర్కీ కళాకారుడు, అతడు ఏ విషయాన్నైనా క్షణంలో గ్రహిస్తాడు అని ఇల్యీచ్ అన్నాడు. అతడెప్పుడూ కూడా గోర్కీతో చాలా నిర్మొగమాటంగా మాట్లాడేవాడు. కాబట్టి గోర్కీ నాటకాల ప్రదర్శకులు అత్యున్నత స్థాయిని అందుకోగలిగినవారయే ఉండాలని కోరేవాడు.

ఇంకా కొద్ది మాసాలలో మరణిస్తాడనగా సాధారణంగా సాయంత్రం పూట అతని కోరికపైనే నవలలను చదివి వినిపించేదాన్ని. శ్చేద్రీన్ రచనలనూ, గోర్కీ రాసిన "నా విశ్వవిద్యాలయాలు"నూ అతనికి చదివి

జీవితంలో తలయెత్తిన అనేక క్లిష్ట సమస్యలవల్ల మేం విషయాన్ని చర్చించడం పడలేదు. కాని ఆ తర్వాత మేం ఈ సైబీరియా ప్రవాసంలో వున్నప్పుడు నాలాగే మహాకావ్యాలన్నీ కూడా ఇల్యీచ్‌కు తెలుసుననీ, అతడు వాటిని, ఎంతో ఇష్టపడతాడనీ, అందుకు తార్కాణం తుర్గేనెవ్ రచనను చదవడమే కాకుండా, అనేకసార్లు చదివాడనీ నేను తెలుసుకున్నాను. నేను సైబీరియాకు వెళ్లినప్పుడు నా వెంట పుష్కిన్, లేర్మొన్‌తొవ్, నెక్రాసొవ్‌ల పుస్తకాలను పట్టుకెళ్లాను. వాటిని ఇల్యీచ్ తన మంచంవద్ద హేగెల్ పుస్తకం పక్కనే వుంచాడు.

వినిపించాను.

అతడు యిక రెండు రోజుల్లో మరణిస్తాడనగా జాక్ లండన్ రాసిన "ప్రాణంపై ప్రీతి" అనే కథను చదివి వినిపించాను – ఆ పుస్తకం యిప్పుడు అతని గదిలో బల్లమీద వుంది. ఇది చాలా శక్తివంతమైన కథ. నిర్మానుష్యంగా వున్న మంచు ఎడారి. అదివరకెన్నడూ అక్కడ మానవుడు అడుగుపెట్టలేదు. అక్కడ ఒక మనిషి బాగా జబ్బుబడిపోయి ఆకలితో మరణిస్తూ ఒక నదిమీది వారధిస్తంభం దగ్గరకు ఎలాగో వెళ్తాడు. అతని బలం ఉడిగిపోతోంది. అతడు నడవ లేకుండా వున్నాడు. ఐనా దేకుతున్నాడు. అతనికి దగ్గర్లోనే ఆకలితో మరణిస్తోన్న ఒక తోడేలు కూడా దేకుతోంది. మనిషికీ తోడేలుకూ జరుగనున్న పోరాటంలో మనిషి జయిస్తాడు. సగం చచ్చి సగం పిచ్చెత్తి గమ్యాన్ని చేరుకుంటాడు. ఈ కథ ఇల్యీచ్ మనసులో బాగా నాటుకుపోయింది. మర్నాడు లండన్ రాసిన మరో కథను చదవమన్నాడు. ఏమైతేనేం, జాక్ లండన్‌లో శక్తివంతమూ, బాగా పేలవమూ మిళితమౌతున్నాయి. రెండో కథ మొదటి దానికి పూర్తిగా భిన్నంగా వుండి – బూర్జువా నీతి బోధిస్తుంది : ఒక నౌక కెప్టెను ఆ నౌక యజమానికి నౌకలో వున్న ధాన్యపు సరకులను మంచి ధరకు అమ్ముతానని వాగ్దానం చేస్తాడు. తన మాటను నిలబెట్టుకోవడానికని తన ప్రాణాన్ని బలియిస్తాడు. ఇల్యీచ్ నవ్వి చెయ్యి వూపాడు.

అదే నేను ఆఖరిసారిగా అతనికి చదివి వినిపించింది.

(వి.ఐ.లెనిన్ సతీమణి ఎన్.క్రుపస్కయ స్మృతులు నుంచి...)

కవిత్వమ్

ఆ రైతన్నా....

వానాకాలమచ్చిపాయె
అరెకరం తడవకపాయె
ఎండాకాలం మొదలాయె
బాయి వూట తగ్గిపాయె
రైతన్న పరేషానాయె
ఎండుతున్న పైరు చూసి
రైతు గుండె తల్లడిల్లిపోయె
సైడు బోరు, నిలువు బోరులంటూ
పది, పన్నెండు బోర్లేసె
సుక్కనీరు రాకపాయె
లక్షరూపాయలు అప్పాయె
పంటనేమో ఎండబెట్టె
గంగమ్మ దయలేదాయె
గవర్నమెంటు చూడదాయె
అప్పులేమో ఎక్కువాయె
ఉన్న గుడిసె అమ్మవట్టె
పెండ్లీడు బిడ్డలుండె
బతుకు తెరువు లేకపాయె
రైతన్నల రాజ్యమనిరి
గొడ్డు, గోజు అమ్మేట్టు చేసిరి
ఇక ఎండలేమో ముదరవట్టె
నీటి చుక్క కానరాదాయె
వ్యవసాయంకు లేదు నీరు
తాగనీకి దూరమాయె
రైతన్నల బతుకులన్నీ
హీనంగా తయారాయె
రైతన్నలకు దిక్కెవరు
రైతురాజ్యం వచ్చేదెన్నడు
రైతు రాజు అయ్యేదెన్నడు?

- ఉండ్రాల రాజేశం

కన్నీటి జడివానలో...

కన్నీటి జడివానలో
తడిచిన యవ్వనం
పేపరు పడవ వలే
నీటిలో కొట్టుకుపోతున్నది!

అర్ధరాత్రి లేచాను
పక్కలో అన్ని శవాల కుప్పలు
రక్తపు సంద్రాలు
చిత్రం! వాటి రంగు నలుపులో వుంది!

అధరాలు అమృతపాశాలై
నునులేత స్పర్శగా శరీరాన్ని
స్పృశించి
కృశింపజేస్తున్నాయి!

బాల్యం ఒక మాయల
మరాఠి
జీవితంలోని ఆనందం
అంతా
అనుభవిస్తారని తొందరగా
వెళ్లిపోతుంది!

ఆకలి చూపులు
కడుపు నిండిన ఈర్ష్యపు
చూపులు
పరస్పరం
పోరాడుతున్నాయి
చివరకు విజయం మాత్రం కన్నీటిదే!



- ఇ. వెంకటేష్

వాళ్లనే మాట్లానిద్దాం!!

గంటలు గంటలు
వ్యర్థ ప్రసంగాలు... గాలి పటాల మాదిరి
మా తలల మీద భ్రమల్ని పుట్టిస్తూ
ఎగురుతుంటే....
చనిపోయాయనుకున్న మా దేశ కోరికల్ని
ఆకాశంలో విహరింప చేస్తుంటే
కుళ్లు వ్యవస్థ తాలూకు రాజకీయనాయకుడు
స్వలింగ సంపర్కీయులలాంటి అమెరికన్
అవ్యవస్థల సుడిగుండాలని,
సిల్కు చేత్తో మన ముఖాలని,
ముంచెత్తాలని చూస్తున్నాడు.
ప్రపంచ బ్యాంకు తయారీ బాంబు
ఇప్పుడు
అవుట్ సోర్సింగ్ పేరుతో చెలామణి అవుతున్నది.
9/11 సొంత గాయాలకు

ఉగ్రవాదపు పూతలు పూస్తూ
పార్లమెంటు విధ్వంసకులకు
క్షమాభిక్షలకు సైతం ముఖ్యమంత్రులతో సిఫారసు
చేయించగలదు... ప్రపంచపోలీసు.
చచ్చేవారికేం తక్కువ
చంపేవారు మనపక్కనుండగ.
అది ఏ రూపంలోనైనా సరే!
మోన్‌శాంటో కావచ్చు, బీటీ వంకాయలు కావచ్చు
చేనేత మగ్గాలు కావచ్చు.
సాంస్కృతిక వ్యవస్థలు కుప్పకూలిపోవడంపై
భయమెందులకు మనకు?
అనైతిక పెంటగన్ ఉండగ
ప్రపంచ సమస్యలపై
గొంతులు పోయేట్టు ప్రసంగించడం
గంటలు... గంటలు.... దండగ.

- తమ్మెర రాధిక

నవ్వుల్ - పువ్వుల్

అగ్గిపుల్ల

తండ్రి : ఇంటికి నిప్పంటుకుంటే ఫైర్ ఇంజన్‌కు ఫోన్ చేయాలి కానీ దేనికోసం వెతుకుతున్నావ్?

రాము : అగ్గిపెట్టె కోసం నాన్నా.

తండ్రి : నిప్పునార్పడానికి నీళ్లు కావాలి కానీ అగ్గిపెట్టెందుకు?

రాము : ముల్లును ముల్లుతోనే తీయాలని, వజ్రాన్ని వజ్రంతోనే కోయాలని మీరేగదా అన్నారు.

ఊరకే

జడ్జి : నువ్వే హత్య ఎందుకు చేశావు?

ముద్దాయి : ఊరకే

జడ్జి : వాట్! ఎవరైనా ఊరకే హత్య చేస్తారా?

ముద్దాయి : అంటే ఏమిటండీ మీ ఉద్దేశం? కిరాయి తీసుకుంటేనే తప్ప చెయ్యకూడదనా?

బాకీ

శంకర్ : ఎక్కడికిరా అంత గాబరాగా వెళ్తున్నావ్?

వంకర్ : రాంబాబు హాస్పిటల్లో చావు బతుకుల మధ్య ఉన్నాడట.

శంకర్ : ఎవరా రాంబాబు..? మీ ఆత్మీయుడా?

వంకర్ : కాదు!... నాకతను వెయ్యి రూపాయలు బాకీ వున్నాడులే. అందుకు.

సాధుజంతువు

శివాచారి : ఏయ్ మిస్టర్... నీ కుక్క నన్ను కరిచింది. అలా కట్టేయకుండా వదిలేస్తే ఎలా?

భాస్కర్ : ఆ కుక్క కరవలేదండి.

శివాచారి : నిజమా!.... ఆ మాట నువ్వెలా చెప్పగలవు?

భాస్కర్ : ఔనండీ... దానికి పళ్లు లేవు. అది సాధుజంతువు. దానికి అపాయం అనిపిస్తేనే కరుస్తుంది. ఇంకో విషయమేమిటంటే అది నా కుక్క కాదండి.

- ఎం.ఎల్.నారాయణ

టీ - సాంబార్

ఎస్.ఐ : ఇలా వచ్చావేంటి... ఏమైనా కంప్లైంటా?

భద్రయ్య : అవును సార్...! ఇవి తాగి చూడండి.

ఎస్.ఐ : (తాగి చూసి) టీ చాలా బాగున్నాయ్.

భద్రయ్య : అది టీ కాదు సార్! మాకు వడ్డించిన సాంబార్.

ఎస్.ఐ: సాంబారా? చాలా బాగున్నాయే. ఏమైనా నువ్వు అదృష్టవంతుడివయ్యా.... ఈ ఒక్క ఐటమ్‌లోనే ఎన్ని ఊహించుకోవచ్చో. అడ్రస్ చెప్పు నేనూ వస్తాను.

హింస టీవీ

భార్య : అసలీ టీవీ వల్ల వయలెన్స్ బాగా పెరిగిపోయిందండి...

భర్త : ఏదైనా చెప్తే అతికినట్టుండాలి. టీవీకి దానికి సంబంధమేంటి?

భార్య : నేనంటున్నది మన పిల్లల గురించి.. వాళ్లు ఏ ప్రోగ్రామ్ చూడాలన్న విషయంలోనే దెబ్బలాడుకుంటున్నారు.

టైమెంత?

విశాల్ : నీకు టైం చూడడం వచ్చా?

సునీల్ : వచ్చు

విశాల్ : అయితే ఎంతైందో ఆ గడియారం చూసి చెప్పు?

సునీల్ : నాలుగైంది.

విశాల్ : నాకర్థం కావడంలేదు. పొద్దుటి నుండి చాలా మందిని అడుగుతున్నాను. అందరూ తలోరకంగా చెబుతున్నారు. ఎవరిని నమ్మాలో తెలియడంలేదు.

ఫెయిల్

మేధన్ : నువ్వు వ్యాపారంలో ఎందుకు ఫెయిలయ్యావో నాకర్థం కావడం లేదు.

దివాళ్ : విపరీతంగా ప్రకటనలు ఇవ్వడం వల్ల.

మేధన్ : నాకు తెలిసినంత వరకు నువ్వు యాడ్స్ కోసం దమ్మిడీ కూడా ఖర్చు చేయలేదే.

దివాళ్ : నిజమే కానీ మా ఎగస్పార్టీవాళ్లు ఖర్చుపెట్టారు.

వియత్నాం గెరిల్లా

జరిగిన కథ:

ట్రువాంగ్, జంగ్‌లను హాయ్‌కు అప్పజెప్పి వెళ్తుంది హావ్. ఐరన్ బ్రిడ్జికి ముందున్న మూడు పల్లెల్లో జంగ్, తరువాత ఉన్న మూడు గ్రామాలలో ట్రువాంగ్ ఉద్యమ బాధ్యతను నిర్వహిస్తారు. కొంతకాలం తర్వాత జంగ్ దళ స్థావరాలను తనిఖీ చేసి, వారితో మాట్లాడ్డానికి హీప్‌మీకు వెళ్తుంది హావ్. హాయ్ ఆమెను జంగ్ దగ్గరకు తీసుకెళ్తాడు. ఆమె జిల్లా కమిటీ నుంచి వచ్చిన ఉత్తరాన్ని జంగ్‌కు ఇస్తుంది. ఆయన అది చదివి ఇక్కడి పరిస్థితి కొద్దిరోజులుగా సరిగాలేకున్నా ప్రజలు తమకు అండగా నిలుస్తున్నారని, ఆయుధాలను పంపమని కామ్రేడ్స్‌తో చెప్పాలని చెప్తాడు. అక్కడి నుంచి తెల్లవారుజామునే ఇతర స్థావరాలకు వెళ్లి అవి క్షేమంగా ఉన్నట్టు తెలుసుకుంటుంది. ప్రసవించే వరకూ హావ్‌ను ఎక్కడికీ వెళ్లొద్దని లువాంగ్ చెప్తాడు. ఇద్దరూ హీప్‌మీ నుంచి సావోబీచ్‌కు బయలుదేరతారు. నెమ్మదిగా నడుస్తూ సాయంత్రానికి సముద్రతీరం చేరుకుంటారు. ప్రమాదం తప్పిందనుకుంటూ ఏదో చప్పుడు వినిపించి వెనుకకు చూడగా శత్రువులు కనిపిస్తారు. ఆ తర్వాత...

మూలం: బుయ్‌డక్ ఆయ్

11వ భాగం

తెలుగు: కొల్లి సత్యనారాయణ

"మనల్ని వెంబడిస్తున్నారు" అన్నాడు.

'ప్రశాంతంగా వుండు'

రైఫిల్‌ను మాపై గురిపెట్టి 'హావ్ మీ ఇద్దరూ అక్కడే నిలబడండి' అని కేకవేశారు.

నా పేరు ఎలా తెలిసిందోనని భయపడ్డాను.

"పరుగెత్తుదాం" అన్నాను లువాంగ్‌తో. దగ్గరలో వున్న గంగపుత్రుల పల్లెవైపుకు పరుగెత్తాం. మా వెనకాల శత్రువులు కాలుస్తూనే వున్నారు.

"ఏ పరిస్థితిలలోనైనా మనం పరుగెత్తాలి". నేను తొందరపెట్టాను.

పల్లెలోకి చేరగానే, మాకు తెలిసిన ఒక ఇంట్లోకి జొరబడ్డాం. ఏమీ మాట్లాడకుండా వెనుక ద్వారం దగ్గర వున్న స్థావరం వద్దకు తీసుకెళ్లాడు ఇంటి యజమాని. అది ఎత్తు తక్కువలో వుంది. వంగి నిలబడవలసి వచ్చింది. మా వెలకాలే నలుగురు శత్రువులూ ఆ ఇంట్లో జొరబడి "ఇద్దరు మీ ఇంట్లోకి వచ్చారు. ఏరి?" అని అరిచారు.

"లోపలికి రాలేవు. మాఇల్లు దాటి అటు పరుగెత్తారు" ఇంటి యజమాని సమాధానం చెప్పాడు.

"ఎటువైపు?"

"ఈ వైపు" అంటూ ఇంటి యజమాని అస్పష్టంగా చూపించాడు. వచ్చిన వాళ్లల్లో ఒకడు ఇంటి యజమానిపై తుపాకి ఎక్కుపెట్టి వుంచాడనుకుంటాను.

'అబద్ధం ఆడుతున్నావ్. లోనికి రావడం నేను చూశాను".

"రాలేదు. నా మాట నమ్మకపోతే ఇల్లు సోదా చేసుకోండి. ఎవరైనా వుంటే నన్ను శిక్షించండి".

"ఏం శిక్ష వేయాలి?" అని "వాళ్లు వుంటే నీ మెడ నరికేస్తా. సరేనా?" అడిగాడు తొత్తు.

"మీ కెవరికైనా కనపడితే మీకిష్టమైన పని చేయండి"

ముఠా నాయకుడు మిగిలిన వాళ్లను లోనికి పిల్చాడు. ఇల్లంతా గాలించారు.

"భూగృహంలో ఎక్కడో దాచి వుంటావ్" అన్నాడు కోపం పట్టలేక.

"అలాంటిదేమీ లేదు".

హఠాత్తుగా సైనికుడొకడు నవ్వడం ప్రారంభించాడు.

"నీ ముఖం చూస్తే తెలుస్తోంది. నువ్వు అబద్ధం చెబుతున్నావని. నిన్ను కాల్చివేసేవాడినే ఆధారం దొరికితే. అందుకని ఊరుకుంటున్నాను. అమాయకుల్ని శిక్షించడం నాకిష్టంలేదు. పది నిముషాల్లో సామాన్లు సర్దు. త్వరగా కానియ్యి" అన్నాడు.

వాళ్లు అంటున్న మాటలు స్పష్టంగా విన్పిస్తున్నాయి. అయితే, వాళ్లు ఏం చేయాలనుకుంటున్నారో అర్థం కాలేదు. సామాన్లు సర్దుతున్న చప్పుడు, వలలను గుంజుతున్న శబ్దం వినపడుతోంది. ఇద్దరం ఊపిరి బిగబట్టి నిలబడ్డాం. కొంతసేపటికి, "ఇంకా సర్దలేదా?" అని అరిచాడు.

"కొంచెం వ్యవధి ఇస్తే చాపలు సర్దుతా" అడిగాడు ఇంటి యజమాని.

అగ్గిపుల్ల గీస్తున్న శబ్దం వినిపించింది. అప్పుడు నాకర్థమైంది.

"దయ చూపండయ్యా! నా ఇల్లు తగలబెట్టకండి. నేనేమీ తప్పు చేయలేదు" అంటూ ఇంటి యజమాని బతిమాలసాగాడు.

"వాళ్లు నీ ఇంట్లోకి రావడం నా కళ్లారా చూశాను. కానీ, నీవు అబద్ధమాడుతున్నావ్. ఇప్పుడైనా నిజం చెప్పు. లేకపోతే ఇల్లు తగలబెట్టేస్తాం".

కొద్ది క్షణాలు ఆగి, "నిజం చెబుతున్నాను. ఇక్కడ ఎవరూ లేరు. మిమ్మల్ని వేడుకుంటున్నాను...." అంటూ ఇంటి యజమాని తిరిగి బతిమిలాడసాగాడు.

నా గుండె వేగంగా కొట్టుకోసాగింది. శత్రువు అంత దుర్మార్గంగా వుంటాడని తలచలేదు. "మేము మాడైనా చస్తాం. లేకపోతే బైటకైనా వస్తాం అన్న వుద్దేశ్యంతో వాళ్లు ఇంటికి నిప్పుపెడతారు. నేను లొంగను. కానీ మాడి చావను. నేను చనిపోవడానికి వీలులేదు".

నాలో నేను నిర్ణయించుకున్నాను. బైట గురించి ఆలోచించాను.

ఇల్లు తగలబడుతున్నట్లు వాసాల పేలుడు చెబుతోంది. రహస్య గృహం గోడకు ఎవరో ఆనుకున్నట్లు నాకు తోచింది. మేమిద్దరం ఊపిరి బిగబట్టి నిలబడ్డాం. గోడకానుకున్నతను అక్కడే చాలాసేపు నిలబడ్డాడు. మంటలు ఇల్లంతా వ్యాపించాయి. రహస్య గృహం వేడెక్కసాగింది.

రహస్య గృహం గోడకు ఆనుకుని నిలబడ్డది

ఇంటి యజమాని అని ఊహించాను. నేను కన్నీళ్ల పర్యంతమయ్యాను. మోచేతులతో గోడపై కొట్టి వెళ్లిపోతున్న అడుగుల చప్పుడు వినపడింది. ఇంటి యజమాని బాతుల గూడు తలుపు తెరిచి "వెంటనే బైటకు రండి" అని పిలిచాడు.

గూటిలో నుండి బాతులను బయటకు తోలాడు. అవి పెద్దగా 'బెబె' అని అరవసాగాయి. మమ్మల్ని తప్పుకుపొమ్మని సంజ్ఞ చేస్తున్నట్లు అర్థం చేసుకున్నా. లువాంగ్ చెయ్యి గట్టిగా నొక్కాను. గోడలు బాగా వేడెక్కాయి. చెమటతో నా ఒళ్లంతా తడిచిపోయింది. వెలుతురు వచ్చే కంతల గుండా పొగ లోనికి వచ్చి చుట్టేసింది. నేను ఉక్కిరిబిక్కిరి అయ్యాను. దగ్గు రాకుండా జాగ్రత్త పడ్డాను. మంటలు మరింత విజృంభించాయి. రహస్య గృహం ఒక కొలిమిలా తయారైంది. లువాంగ్ చెయ్యి కుదిపాను. ఇద్దరం రహస్య గృహం తలుపు పక్కకు నెట్టి బయటికి దూకాం. మంటలు మమ్మల్ని చుట్టుముట్టాయి. మా ముఖాలకు బాగా సెగ తగిలింది. అప్పుడు మా మంటల గురించి ఆలోచించలేదు. త్వరగా అక్కడనుండి పారిపోవాలన్నదే మా ఆలోచన. దొడ్డి గుమ్మం గుండా బయటకు వచ్చి బూరుగు చెట్ల వద్దకు పరుగెత్తాం. ఆ తొత్తులు మమ్మల్ని చూశారు. మండుతున్న ఇల్లు వదిలిపెట్టి కాల్పులు ప్రారంభించారు. మేమిద్దరం చెట్ల చాటుకు తప్పుకున్నాం. కొంత దూరం వెంబడించి నిలబడి కాల్పులు జరిపారు. బజ్‌మంటూ గుండ్లు మా పక్కగా దూసుకుపోతున్నాయి. మాకు మాత్రం తగలలేదు.

చీకటి పడిన తర్వాత మేము "ఎలిఫెంట్ దేవాలయం వద్దకు చేరుకున్నాం. నేను బాగా అలసిపోయాను. గొంతు మండిపోతోంది. పరుగెత్తుతున్నప్పుడు, పొట్టలో నుండి శిశువు జారిపోతున్నట్లుగా ఫీలయ్యాను. కాళ్లు లావెక్కి స్తంభాల్లా అయిపోయాయి. కదలటం కష్టంగా వుంది. మేము 'సావో బీచ్' చేరేసరికి అర్థరాత్రి అయ్యింది. ఆ తొత్తులు మమ్మల్ని వెతకడం మానేశారు.

"అలసిపోయాను. కొంచెంసేపు విశ్రాంతి తీసుకుంటా" అని ఇసుక మీద కూలబడ్డాను. పొట్ట చేత్తో పట్టుకుని రొప్పుతున్నా. ఒళ్లంతా చెమటలు పోశాయి. విసురుగా వస్తున్న గాలికి నాకు వణుకు పుట్టింది. కొంచెం సేపు వుండి లేచి నిలబడ్డా. లువాంగ్ సహాయంతో పల్లెకు చేరా.

8

ప్రసవించే రోజులు దగ్గరపడే కొలదీ మామయ్యలో ఆదుర్దా ఎక్కువైంది.

హిప్‌లిన్, హీప్ ట్రువాంగ్ వంటి ఇతర గ్రామాల్లో అనేక ఘనకార్యాలు చేసిన కామ్రేడ్స్ చాలామంది వున్నారు. వారిని అభినందించాలని జిల్లా కమిటీ నిర్ణయించింది. "హిప్‌మీ, హీప్‌లో

"నీ చివరి ప్రయాణం విషయం చూద్దాం. నువ్వు ఇంటికి వెళ్లేటప్పుడు లువాంగ్ నీతో వస్తున్నాడని తెలిసినప్పుడు అతన్ని ఆపేయాల్సింది. అతను ఉత్తరం పట్టుకొచ్చాడు. నీతో రావాల్సిన అవసరం ఏవిధంగానూ లేదు. నీకు ఏదైనా ప్రమాదం జరిగితే సహాయం చేయడానికి మాత్రం అతనిని వెళ్లమన్నాం. శత్రువులు అతన్ని ఎరుగుదురు. అందువల్లే మిమ్మల్ని వెంటాడారు. అదృష్టవశాత్తు మీ ఇద్దరూ తప్పుకున్నారు. ఇప్పుడు నువ్వు కూడా శత్రువులకు తెలిసిపోయావు"

కూడా ఇంకా కొంతమంది వున్నారు" అంది దువాంగ్. తర్వాత నా రెండు చేతులూ పట్టుకుని,

నిన్ను కూడా అభినందించాం! నీకు తెలుసా? ఇదేదో వ్యక్తిగత అభినందన అనుకోమాకు. జిల్లా కమిటీ మొత్తంగా ఈ అభినందనలు తెలియజేస్తోంది. హావ్ నువ్వు అందుకు తగిన దానవు. నీపై విశ్వాసం వుంచాను. నా విశ్వాసాన్ని వమ్ముచేయలేదు. మన కామ్రేడ్స్‌ను తీసుకెళ్లిన ప్రాంతాలు బాగున్నాయి. ఈ విషయం వారు ముక్తకంఠంతో చెప్పారు. ఆ స్థావరాల నుండి తమ కార్యకలాపాలను విస్తృతపరిచారు. వ్యక్తిగతంగా నా అభినందనలు కూడా తెలియజేస్తున్నా" అన్నది దువాంగ్.

"నిన్నెందుకు అభినందించకూడదు?"

దువాంగ్ తలూపి, "దురదృష్టవశాత్తు నాలో అనేక లోపాలున్నాయి" అన్నది.

"ఏం లోపాలు?"

"ఉదాహరణకు నీ చివరి ప్రయాణం విషయం చూద్దాం. నువ్వు ఇంటికి వెళ్లేటప్పుడు లువాంగ్ నీతో వస్తున్నాడని తెలిసినప్పుడు అతన్ని ఆపేయాల్సింది. అతను ఉత్తరం పట్టుకొచ్చాడు. నీతో రావాల్సిన అవసరం ఏవిధంగానూ లేదు. నీకు ఏదైనా ప్రమాదం జరిగితే సహాయం చేయడానికి మాత్రం అతనిని వెళ్లమన్నాం. శత్రువులు అతన్ని ఎరుగుదురు. అందువల్లే మిమ్మల్ని వెంటాడారు. అదృష్టవశాత్తు మీ ఇద్దరూ తప్పుకున్నారు. ఇప్పుడు నువ్వు కూడా శత్రువులకు తెలిసిపోయావు".

"లువాంగ్ మూలంగా నేను తెలవలేదు. అంతకుముందే నన్ను వాళ్లు ఎరిగివున్నారనుకుంటా. లేకపోతే పేరుపెట్టి పిలిచేవాళ్లు కాదు" అన్నాను నేను.

"నాకు తెలుసు. మూడోసారి నువ్వు వెళ్లినప్పటి నుండి వారు నీపై కన్నువేసి వుంచారు".

"వాళ్లు ఎక్కడ వున్నారు?"

"వాళ్లు ఏస్థావరంలోనూ వుండడం లేదు. ఐరన్‌బ్రిడ్జిలోని పూటకూళ్ల ఇంట్లో వుంటున్నారు".

"పూటకూళ్ల ఇల్లా!?"

దువాంగ్ అవునన్నట్లు తలూపి, "అక్కడకు సారాయి తీసుకుపోయే వానిని ట్రువాంగ్, జంగ్‌లు అటకాయించారు" అని చెప్పింది.

నాకు కోపం వచ్చింది. చప్పట్లు కొడుతూ, "ఆమె చాలా దుర్మార్గురాలు" అన్నా.

"మిమ్మల్ని గుర్తుపట్టకపోవయినట్లయితే, మన పని తేలికగా వుండేది".

"బహిరంగంగా వెళ్లడానికి వీలులేకపోతే, రహస్యంగా వెళతాను" అన్నా అనాలోచితంగా.

"బహిరంగంగా పని చేయడమే ఎప్పుడూ మంచిది".

"పేలుడు పదార్థాలు చేరాయా?"

"ఆ"

నాకు ప్రసవనొప్పులు ఎక్కువైనాయి. దువాంగ్ వెంటనే నన్ను పడుకోబెట్టింది.

"ఇదిగో కొంచెం ప్రయత్నం చెయ్యి" అన్నది దువాంగ్ మృదువుగా. నొప్పి ఎక్కువగా వున్నా నవ్వడానికి ప్రయత్నించాను. భయంవల్ల చెమ్మగిల్లిన కళ్లతో నా వంక చూస్తోంది. అయితే ప్రేమ తొణికిసలాడుతోంది.

"నేను ఇక్కడే వున్నాను" అన్నది.

నొప్పి పెద్దగా వచ్చింది. నొప్పి రొమ్ముల వరకూ వచ్చింది. పొట్ట బరువు తగ్గుతున్నట్లు, నరాలు సళ్లు ఇచ్చినట్లు ఫీలయ్యాను. కళ్లు బైర్లు కమ్మాయి. స్పృహ తప్పింది. అయితే "పిల్లవాడు" అన్న మాట మాత్రం వినపడింది. ఆ మాటకూడాఏదో కలలో విన్నట్లుగా వుంది.

9

నేను బాలింతగా వున్నప్పుడు థై తరచూ నా దగ్గరకు వచ్చి కూర్చుంటూ వుండేది. చెయ్యి ముద్దుపెట్టుకుంటూ వుండేది. చిట్టి తమ్ముడు వంక మాత్రం చూసేది కాదు. జబ్బుతో వున్నాననుకుని సానుభూతిగా చూసేది.

"అమ్మా! నొప్పిగా వుందా?" ఒకనాడు అడిగింది.

పాప మెడ చుట్టూ చేతులు వేసి, "లేదు. మీ అమ్మకు ఏ నొప్పిలేదు. విశ్రాంతి తీసుకుంటోంది. కొన్ని రోజులు పోతే అమ్మ బాగుంటుంది. అప్పుడు నిన్ను సముద్రపు ఒడ్డుకు షికారుకు తీసుకుపోయి నత్త గుల్లలు ఏరిపెడుతుంది".

"ఎప్పుడు వెళ్దాం అమ్మా?".

"రెండు మూడు రోజుల్లో. అయితే తాతయ్య అనుమతి తీసుకోవాలి".

(ఇంకా వుంది)

కళ



చూపున్న రాగం శృతిబద్ధ భావం

సాధారణంగా వెలుతురుకు అలవాటు పడ్డవారు ఒక్కసారిగా చీకటిలో ఉండాల్సి వస్తే వారికి ప్రత్యక్ష నరకమే. మరి తొలి నుండి వెలుతురుకు అలవాటై మధ్యలో దాన్ని పోగొట్టుకున్న వారి మానసిక పరిస్థితి ఎలా ఉంటుంది? దాని మాట అటుంచితే మనోనిబ్బరం మాత్రం అద్భుతంగా పెరిగి అసామాన్య విజయాలను సాధించగలుగుతారని చరిత్ర నిరూపిస్తోంది.

మోహనకృష్ణ - ఆయన రాగం మాదిరే మృదు మధురం. ఆ గళంలో ఏ రాగమైనా ఇట్టే ఒదిగిపోతుంది. ముగ్ధమనోహరంగా పలుకుతుంది. డిగ్రీ చదువుకునే రోజుల్లో క్రమంగా చూపు మందగించి కళ్లు పూర్తిగా విశ్రాంతి తీసుకున్నా కనులు లేవని కలత పడకుండా వారసత్వంగా సంక్రమించిన నాదోపాసనను నలుదిశలా వ్యాప్తి చేస్తూ అఖండ విజయాలు సొంతం చేసుకుంటున్న 48 వసంతాల మోహనకృష్ణ జీవన ప్రస్థానంలోని విభిన్న రాగాలు వారి మాటల్లోనే ...

బాల మురళీకృష్ణతో మోహనకృష్ణ

"నేను సెప్టెంబరు 3, 1962న కృష్ణాజిల్లా, మచిలీపట్నంలో పుట్టాను. దేవరకొండ కుసుమ, సుబ్రమణ్యం నా అమ్మానాన్నలు. నాన్న ఎ.సి.కాలేజీలో బోటనీ ప్రొఫెసర్‌గా పనిచేసేవారు. అమ్మ టీచరుగా చేసేది. మా తాత డి.వి.సుబ్బారావు ప్రసిద్ధ రంగస్థల కళాకారుడు. అప్పట్లో "సత్య హరిశ్చంద్ర" నాటకం వారుండడం వల్లనే గొప్ప ప్రజాదరణ పొందిందనడంలో అతిశయోక్తి లేదు. వారసత్వంగా వచ్చిన సంగీతమే నన్ను ఈ రంగంలో నిలబెట్టింది.

ఇంట్లో ఎక్కువగా పద్యాలు పాడుతుండేవారు. మా అమ్మమ్మ చాలా బాగా పాడేది. అతిచిన్న వయసులో శృత పాండిత్యం వల్లనే పద్యాలు పాడుతుండేవాడిని. 8 ఏళ్ల వయసులో శిష్టు ప్రభాకర్ కృష్ణమూర్తి శాస్త్రి దగ్గర సంగీతం నేర్చుకోవడానికి చేర్పించారు. అవగాహన అంతగా రాని వయసు. పద్ధతి తెలిసేది కాదు. ఘంటసాల పాటలంటే విపరీతమైన అభిమానం, పిచ్చి ఏర్పడింది. సంగీతం నేర్చుకునే వాళ్లంటే ఏ వర్ణమో పాడతారు అనుకునేవాళ్లు. నేను మాత్రం ఘంటసాల పాటలు పాడుతుండేవాడిని.

సంగీతం చెప్పింది చెప్పినట్లు పాడేవాడిని కానీ, దాని విలువ, రుచి తెలిసేది కాదు. కచేరీలకు తీసుకెళ్తే బాగా వస్తుందని అట్లా చేశారు. కొంచెంసేపు విని నిద్రపోయేవాడిని.

రేడియోలో జనరంజని బాగా వినేవాడిని. మద్రాసు నుంచి కచేరీలు ప్రసారం అవుతాయని తెలిసేది కాదు. ఇంటర్మీడియట్ వచ్చేవరకు నా సంగీతం అంతా పాటల ప్రభావంతోనే సాగింది. సంగీతం నేర్పిస్తుంటే సినిమా పాటలు పాడుతున్నాడని ఇంట్లో అందరూ బాధపడుతుండేవారు. బాగా తెలుసుకుంటానని టేపురికార్డర్ కొని ఇచ్చారు. అందులో ఘంటసాల పాటల క్యాసెట్ పెట్టుకుని వినొచ్చని భలే సంతోషించేవాణ్ణి.

ఓసారి మా గురువుగారు బాలమురళీకృష్ణ పాడిన క్యాసెట్ ఇచ్చి వినమన్నారు. దాన్ని విన్నాక పిచ్చెక్కిపోయింది. అలా నా ధ్యాస కర్ణాటక సంగీతం వైపు మరలింది. "హిందూ" పత్రికలో రేడియో కార్యక్రమాలు ప్రచురిస్తుండేవారు. అలా నిత్యం ఇండియన్ స్టేషన్లు వింటూ మరుసటి రోజు ఆ కీర్తనను ప్రాక్టీసు చేస్తుండేవాడిని.

ఒకసారి బొటానికల్ టూర్ సందర్భంగా మా నాన్న మద్రాసు తీసుకెళ్లారు. సినీ గాయని బి.వసంత మా నాన్నకు సోదరి వరుస. వారింట్లోనే ఉన్నాం. అప్పుడే నా కీర్తన విని బొడ్డుపల్లి రవీంద్రనాథ్, మంగళంపల్లి దగ్గర పాడిస్తానని తీసుకెళ్లారు. "మహదేవ సుతమహం" .. అని ఒక కీర్తన పాడాను. వారు చాలా సంతోషించారు. అటు తర్వాత 4,5 నెల్లకు అనుకుంటా బందరు వచ్చి రెండు రోజులున్నారు.

"తనవంటి వారిని శిష్యులుగా తయారు చేయాలంటే గురుకుల విద్యలోనే సాధ్యమని చెప్పడంతో నన్ను పంపిద్దామని మావాళ్లు అనుకున్నారు.

అప్పటికి నేను బి.కాం ఫస్టియర్ చదువుకుంటున్నా. నా చదువు సంగతి తెలిసి "సెలవుల్లో మద్రాసు తీసుకువస్తుండండి. డిగ్రీ అయిపోయాక చూద్దాం" అన్నారు.

ఆ రోజు ఊళ్లో జరిగిన వారి కచేరిని నేను నిద్రపోకుండా విన్నా. దేవలోకంలో విహరించినట్లయింది. అప్పటితో సంగీతం అంటూ నేర్చుకుంటే వారి దగ్గరే నేర్చుకోవాలనే దృఢ నిశ్చయానికి వచ్చాను.

1980 జూన్ 17న వారి వద్ద సంగీతం మొదలుపెట్టాను. ఒక వర్ణం, 3 కీర్తనలు చెప్పారు. మద్రాసులో ప్రముఖ గాయని విజయలక్ష్మీ శర్మ గారింట్లో ఉండేవాడిని. అదే ఏడాది ఆకాశవాణి జాతీయ స్థాయిలో నిర్వహించిన సంగీత కచేరిలో తొలిబహుమతి నాకు వచ్చింది. అప్పట్లో గ్రేడింగు ఇచ్చేవారు. 1980లో విజయవాడ ఆకాశవాణి జరిపిన ఆడిషన్‌లో సెలెక్టయ్యాను.

డిగ్రీ చివరి సంవత్సరంలో ఉండగా "కళ్లకలక" తీవ్రంగా వచ్చింది. కళ్లు తెరవలేకపోయాను. నా ఆరోగ్యం సెకండ్

ఇయర్‌లోనే తీవ్రంగా దెబ్బతిన్నది. రెటీనా మీద పిగ్మెంట్ ఏర్పడి దూరంగా ఉన్నవి కనిపించేవి కాదు. ఫైనలియర్ పరీక్షలప్పుడు వచ్చిన కళ్ల వ్యాధి మరింత తీవ్రమైంది. రాయాలని తలవంచితే కుండతో పోసినట్లు నీళ్లు కారిపోయేవి. 15 రోజుల్లోనే క్రమేణా చూపు మందగించిపోయింది. అంతవరకు లోకాన్ని చూసిన నా కళ్లు చీకటి అయిపోయాయి. మెంటల్‌గా డిప్రెషన్‌కు లోనయ్యాను. నా పరిస్థితిని ఇంట్లో చెప్పకపోయినా వాళ్లు గ్రహించగలిగారు. అప్పుడే నా అసలు జీవితం ప్రారంభమైంది. దేవుడిచ్చిన ఈ శాపమే నా పాలిట వరంగా మారింది. ఎంతో ప్రయోజనం పొందాను. పూర్తిగా సంగీత కళకు జీవితాన్ని అంకితం చేశాను.

బాలమురళి అభిమాని, మా దూరపు బంధువు, వయొలినిస్టు అయిన శ్రీ ఇక్కుర్తి వెంకటేశ్వర్లుగారిది మద్రాసు. ఆయన ఇంటికి వెళ్లి సంగీత తపస్సు ప్రారంభించాను. కొన్నాళ్లకు ఇల్లు దొరికి వేరేచోట ఉన్నాను. గురువుగారు వీలు దొరికినప్పుడల్లా కనీసం 10 నిమిషాలయినా పాఠం చెప్పేవారు. మద్రాసులో నీటి కొరత ఏర్పడి తిరిగి బందరు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దగ్గరి ప్రాంతాలకు వచ్చినప్పుడల్లా గురువుగారు పిలిపించి పాఠం చెప్పేవారు.

కొన్నాళ్ల తర్వాత "మా ఇంట్లోనే మేడపై రూము ఖాళీగా ఉంది. అందులో ఉండు. నీ పరిస్థితిని బట్టి వేరేచోట నుండి వచ్చి నేర్చుకోవడం కష్టం" అని బాలమురళి చెప్పడం నా జీవితంలో గొప్ప మలుపు. అలా ఆరు సంవత్సరాలు వారి దగ్గర గడిపి సంగీతాన్ని, జీవితాన్ని చాలా చదవగలిగాను. ఊళ్లో లేకపోతే తప్ప నిత్యం పాఠం చెప్పకుండా ఉండేవారు కాదు. నేను సాధన చేస్తుంటే తప్పులు సరిదిద్దేవారు. సంగీతం చెప్తుంటే వేదం చెప్తున్నట్లుండేది. అక్కడున్న రోజుల్లో 600 కీర్తనలు నేర్చుకున్నాను. నేను ఒక్కడినే ఎక్కువ నేర్చుకోగలిగానని నాకుండడంతో గర్వంగా అనిపిస్తుంటుంది. 72 స్థాయిల్లో 35 తాళగతుల్లో కర్ణాటక సంగీతంలో శిక్షణ పొందాను.

ఈ అదృష్టం అంతా వారి దగ్గర గురుకుల పద్ధతిలో ఉండడం వల్లనే సాధ్యం అయింది. మిగతావారికి ఇవాల్టి పాఠం వస్తేనే కొత్తది చెప్పేవారు.

గురువుగారు తనతో పాటు కచేరీలలో పాడిస్తుండేవారు. ఇవాల్టికీ పాడుతున్నాను.

అయితే వారితో పాడడం చాలా కష్టం. నేర్చిన పద్ధతిలో పాడరు. కూర్చున్నప్పటి నుండి తనకు వచ్చిన ఆలోచనలను బట్టి ఆయన గానం సాగుతుంటుంది.

పాడిన ప్రతిసారీ కొత్త అనుభూతి కలుగుతుంటుంది. వారి దగ్గర ఎంత విద్య



బాలుతో మోహనకృష్ణ

నేర్చుకున్నా వెనకాల పాడుతూ నేర్చుకున్నది, ఇప్పటికీ నేర్చుకుంటున్నదీ ఎక్కువే అనడం అతిశయోక్తి కాదు.

శాస్త్రీయంగా నేర్చుకోవడం వల్ల ఇతర ప్రక్రియలైన లలిత, సినీ సంగీతాలు ఏయే రీతుల్లో పాడాలో బాగా అలవాటయింది.

ఆంధ్రాయూనివర్సిటీ నుండి సంగీతం (గాత్ర)లో డిప్లమో డిస్టింక్షన్‌లో పాసయ్యాను. 1987లో ఆకాశవాణిలో తంబుర కళాకారునిగా ఉద్యోగం పొందాను. రేడియోలో గాత్ర సంగీత కళాకారునిగా ప్రత్యేక పోస్టు ఉండదు. అందువల్ల రెండు పనులు నిర్వర్తిస్తుంటాను. ప్రస్తుతం 'ఎ' గ్రేడు ఆర్టిస్టుగా హైదరాబాద్ కేంద్రంలో ఉద్యోగం చేస్తున్నాను. దీనివల్ల లలిత, శాస్త్రీయ సంగీతాలతో పాటు విభిన్న ప్రాంతాల సంగీత రీతులు వినగలిగే అవకాశం కలుగుతోంది. 'ఈ మాసపు పాట'కు తొలిసారి ట్యూన్ సమకూర్చే అవకాశం కలిగింది. "ఎవరో దయామయుడు" అనే గీతంతో ప్రారంభించి ఇప్పటికి 100 గీతాలకు బాణీలు చేశాను.

శాస్త్రీయ సంగీతం పాడే ప్రతి వాళ్లూ సినీ, లలిత గీతాలు పాడడం కష్టం. ఈ మూడింటికీ దేని టెక్నిక్ దానికి ఉంటుంది. వాటి తీరును బాగా అవగాహన చేసుకుని గానం చేయగలిగితేనే ఆయా సంగీతాల్లో గల వైవిధ్యం మనం ప్రదర్శించగలం.

"నాకు చూపు లేకపోవడం వల్ల, నేర్చుకునే విద్య మీద శ్రద్ధ పెరిగింది. దానిక్కారణం చూడగలవారు వారి ముందు పుస్తకం పెట్టుకుని పాడతారు. కానీ నాకు ఆ అవకాశం లేదు. ఏదైనా కంఠతా రావాలి. దీనివల్ల పాడే పాట అనుభవించి పాడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అలాంటప్పుడే శ్రోతకు అది బాగా చేరువవుతుందని నా అభిప్రాయం. సంగీత, సాహిత్యాలకు సమప్రాధాన్యత ఇవ్వడం వల్ల నా మనసులోని భావం వినేవారి హృదయానికి దగ్గరయ్యే అవకాశం ఎక్కువ.

మా అమ్మమ్మ పేర "రాగవర్ధని" కల్చరల్ అసోసియేషన్‌ను స్థాపించి పిల్లలకు సంగీతం నేర్పిస్తూ వారితో ప్రోగ్రాములు ఇప్పించి ప్రోత్సహిస్తున్నాను. నా శిష్యుల్లో సాయిచరణ్, జ్యోత్స్న, రమ్య (ఇండియా సూపర్ సింగర్స్) బాగా పాడుతున్నారు.

"బ్లూ లోటస్ ఇన్ఫర్‌మేటిక్" సంస్థ "మ్యూజిక్ టీచర్" అనే పేరుతో "బ్యూటీ ఆఫ్ కర్ణాటక మ్యూజిక్", "రాగనిధి" అనే ప్రాజెక్టులను నిర్వహించి హైదరాబాద్‌లో నేను వెలుగులోకి రావడానికి సహకరించింది. గత 5 సంవత్సరాలుగా సినీ నేపథ్య గాయకుడు ఎస్.పి బాలసుబ్రమణ్యంతో కలిసి "స్వరరాగ సమ్మోహనం" అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాను.

"చాలామందికి, కర్ణాటక సంగీతం పాడితే ఎక్కువసేపు కూర్చోరు, సినిమా పాటలు పాడితే ఎక్కువసేపుంటారనే అపోహ ఉంది. కానీ అన్ని సంగీతాలూ పాడేవారి సమర్థతను బట్టి కూర్చో పెట్టగలవని నిరూపించేందుకు నేను ఒక కర్ణాటక గీతం పాడడం, అదే బాణీపై ఆధారపడిన మరో సినీ గీతాన్ని బాలసుబ్రమణ్యం ఆలపించడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. దీనికి ప్రేక్షకుల నుంచి మంచి ప్రోత్సాహం వచ్చింది. అలాగే 'బ్లాక్' అనే ప్రోగ్రాముకు జడ్జీగా వ్యవహరించాను. ఒక బ్యానర్ వారు "విజువల్లీ ఛాలెంజ్‌డ్" అనే శీర్షికన పిల్లలకు, పెద్దలకు రెండు సిరీస్‌లు నిర్వహించి నాలాంటి వారు నిరాశ పడకూడదని నిరూపించారు. ఇది నా జీవితంలో మరువలేను.

ఛానెళ్లు వచ్చాక కర్ణాటక సంగీతం నేర్చుకునే వారు పెరిగారు. నేర్చుకోకపోవడం వల్ల నష్టాలు చెప్తూ వచ్చారు ఎస్.పి.బాలసుబ్రమణ్యం. అన్ని ఛానెళ్లు ఇదే బాటపట్టాయి. సంగీతం నేర్చుకునే వారి సర్కిల్ బాగా పెరిగింది. దాన్ని సక్రమమైన పద్ధతిలో వినియోగించుకుంటూ అభివృద్ధి చెందాలి. గురువులు, తల్లిదండ్రులు అందుకు తగ్గ సూచనలు చేయాలి".

పోటీలో ఎటువంటి విజయం సాధించినా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందడుగు వేస్తేనే మంచి కళాకారుడు కాగలుగుతారన్నారు మోహన కృష్ణ. విదేశాల్లో ఇప్పటికీ అనేక కచేరీలు చేస్తూ వివిధ సంస్థల సత్కారాలను పొందుతూ సుమారు మూడు వేల కచేరీలు, వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రస్తుతం కంచి కామకోటి పీఠానికి ఆస్థాన విద్వాంసులుగా ఉన్నారు. ప్రపంచాన్ని కళ్లతో చూడలేకపోయినా పదనిసల సుస్వరాల పథంలో పయనిస్తూ పలువురికి మార్గదర్శకులుగా వుంటున్న మోహనకృష్ణ కృషి ప్రశంసనీయం.

- కాశ్యప

తేడాలు చెప్పాలోచ్

కిందున్న రెండు బొమ్మల్లో 5 తేడాలున్నాయి. అవేంటో, ఎక్కడున్నాయో చెప్పండి.





దేని విలువ ఎంత?

ఫ్రెండ్స్... పై బాక్సును చూస్తే మీకు అర్ధవృత్తాలు, నక్షత్రాలు, త్రికోణాలు, చతురస్రాలు కనిపిస్తున్నాయి కదూ. అలాగే ప్రతి లైను చివరిలో కొన్ని అంకెలు కూడా వున్నాయి కదా. ఇప్పుడు మీరేం చేయాలంటే ఏ గుర్తు విలువ ఎంతో కనిపెట్టాలి. తర్వాత ఆ విలువలను ప్రతి బాక్సులో వేసి ప్రతి లైనులో వున్న అంకెలను కూడండి. వాటి మొత్తమే ఆ లైను చివరిలో వున్న అంకెకు సమానం.

కనిపించాయా...

పిల్లలూ... కిందున్న బొమ్మను చూడండి. భలేగా వుంది కదా. మనుషులు చేపల్ని పడితే, చేపలేమో పువ్వుల్ని పట్టుకుంటున్నాయి. అసలు విషయానికొస్తే ఈ బొమ్మలో మరికొన్ని వస్తువులు వున్నాయి. వాటిని వెతికి పట్టుకోండి. అవేంటంటే గొడుగు, పెన్,బాల్, టై,జండా, ఐస్‌క్రీం, కేక్‌కప్, సాక్స్.



	7					8		
			2		4			
		6					3	
			5					6
9		8			2		4	
	5			3		9		
		2		8			6	
	6		9			7		1
4					3			

సుడోకు

ఫ్రెండ్స్... మీకు సుడోకు గురించి తెలుసు కదా? ఏంచేయాలంటే అడ్డంగా, నిలువుగా ప్రతి లైనులోనూ, లోపలి చతురస్రంలోనూ ఒకటి నుండి తొమ్మిది వరకు అంకెలు ఒకసారి మాత్రమే రాయాలి.

మూడుతో ఆరు ఎలా?

ఇవాళ మీకో పజిల్ తెచ్చామర్రా. పక్కనున్న మూడు అగ్గి పుల్లలతో ఆరును చేయాలి. అదీ వున్న మూడు పుల్లలతోనే సుమా.



P	D	A	E	L	E	V	E	S	E	N	A	G	N	A	M	N	T	I
N	E	G	Y	X	O	E	I	M	U	N	I	T	A	L	P	I	U	G
R	M	P	L	U	T	O	N	I	U	M	R	D	N	E	N	T	N	D
O	N	O	C	I	L	I	S	I	Q	I	D	A	N	E	V	R	G	Y
M	U	I	D	O	S	Q	T	L	R	B	N	I	D	M	I	O	S	R
M	U	I	T	N	O	R	T	S	G	O	M	A	E	O	R	G	T	U
T	V	O	E	N	W	I	B	Y	H	O	L	P	R	M	N	E	E	C
R	V	J	L	O	V	M	C	Y	R	R	V	H	T	U	S	N	N	R
G	A	B	A	R	I	U	M	B	P	C	A	L	C	I	U	M	C	E
F	G	R	I	I	T	N	O	T	P	Y	R	K	X	D	L	M	O	M
L	O	N	S	O	N	I	C	K	E	L	Z	E	S	A	I	A	B	N
U	L	K	E	E	D	Q	T	C	S	I	N	M	R	R	T	G	A	M
O	D	H	A	O	N	I	S	A	N	O	U	S	S	C	H	N	L	U
R	T	N	R	E	N	I	N	C	N	I	N	I	J	V	I	E	T	I
I	C	O	T	E	Z	A	C	E	M	I	L	O	L	V	U	S	V	M
N	L	B	S	S	P	G	O	O	Q	V	U	M	R	R	M	I	P	D
E	V	R	V	O	E	P	R	R	E	H	W	M	D	O	E	U	C	A
Y	G	A	L	T	T	H	O	R	N	O	G	R	A	E	B	M	D	C
G	X	C	V	G	C	P	W	C	N	H	N	E	G	O	R	D	Y	H

ఎక్కడున్నాయో...!

ఫ్రెండ్స్.... కింద 20 మూలకాల పేర్లు వున్నాయి. అవి పైనున్న బాక్సులో అడ్డంగానో, నిలువుగానో ఎలావున్నా సరే గుర్తుపట్టి సున్నా చుట్టండి.
1.argon, 2.arsenic, 3.barium, 4.boron, 5.bromine, 6.cadmium, 7.calcium, 8.carbon, 9.chlorine, 10.chromium, 11.cobalt, 12.copper, 13.fluorine, 14.gold, 15.hydrogen, 16.iodine, 17.iron, 18.jripton, 19.lead, 20.lithium.

ఏంటో అవి!

హాయ్ నేస్తాలూ... కింది చిత్రంలో ఎవరున్నారో తెలుసా? ఆమాత్రం తెలీదా మొనాలిసా పెయింటింగ్ అంటున్నారా. కరెక్టే. ఐతే ఆమె పెయింటింగ్‌లో కొన్ని జీవులు దాగివున్నాయి. వాటిని గుర్తించి సున్నా చుట్టండే.





దారి చెప్పేస్తే పోలా..

జవాబులు

ఏంటో అవి!:
మొనాలిసా మెడ దగ్గర పిల్లి, మొహంమీద పక్షి, చేతుల దగ్గర కుందేలు, వెనుక సముద్రంలో మనుషుల మొహాలు, నక్క వున్నాయి.

తేడాలు ఎక్కడున్నాయో:
1.స్కూల్ బ్యాగ్ కవర్ క్లిప్, 2.ఎడమవైపు ఇంటి పై కప్పు 3.మధ్యలో వున్న ఇంటి పై కప్పు 4. ట్రాఫిక్ సిగ్నల్స్‌కి వేలాడుతున్న గుడ్డకు వున్న మొదటి ముడి, 5. కారు పక్కనున్న స్తంభం.

దేని విలువ ఎంత?...:

2	4	1	3
1	1	2	4
3	4	4	1
1	2	3	3

మూడుతో ఆరు ఎలా?...:



కనిపించాయా...:

సుడోకు....:

2	7	9	3	1	6	8	5	4
3	8	5	2	7	4	6	1	9
1	4	6	8	5	9	2	3	7
7	2	4	5	9	1	3	8	6
9	3	8	7	6	2	1	4	5
6	5	1	4	3	8	9	7	2
5	9	2	1	8	7	4	6	3
8	6	3	9	4	5	7	2	1
4	1	7	6	2	3	5	9	8

బతుకు 'ప్రియం'... పొదుపు నయం

"ష్...అబ్బబ్బ! ఏం ధరలు? ఏం ధరలు? కొనలేకపోతున్నాం. తినలేకపోతున్నాం"

★★★

"ఈ జీతపురాళ్లతో పెరిగిన ధరలతో సంసారాన్ని ఈదడం నావల్ల కాదు"

★★★

"హు...కలికాలం. మా రోజుల్లో చేత్తో డబ్బులు పట్టుకెళ్లి... సంచిలో సరుకులు తెచ్చేవాళ్లం. ఇవాళ చూడు సంచితో డబ్బు తీసుకెళ్లి చేత్తో సరుకులు తెస్తున్నారు...ఏం తింటాం?"

★★★

ప్రతి ఇంటా తరచుగా వినబడుతున్న మాటలివే. చుక్కలనంటిన ధరలను మచ్చిక చేసుకోలేక... చటుక్కున అందుకోలేక సామాన్యులు సతమతమైపోతున్నారు. జీతం అందుకున్న సంతోషం పట్టుమని పదిరోజులు కూడా నిలవక నీరసపడిపోతున్నారు. అతిథులు గడపలో కాలు పెట్టీ పెట్టకమునుపే రాబోయే అదనపు ఖర్చు లెక్కించేస్తున్నారు. ఎవరు ఏ పనిలో వున్నా మెదడులో కొంత భాగాన్ని ధరల గురించి ఆలోచించడానికే కేటాయిస్తున్నారు.

ఇంత జరుగుతున్నా... ప్రభుత్వాలు చేస్తున్నది మాత్రం సున్నా. ఓట్లేసి గెలిపించిన నేరానికి మన నెత్తిన ధరల గుదిబండ బానే పెట్టాయి. దయచేసి వాటిని దించి పుణ్యం కట్టుకోండని ఎంతగా వేడుకున్నా బధిరాంధ ప్రభుత్వాలకు వినిపిస్తేగా! అందుకు నిరసనగా 'జైల్ భరో'లు కూడా చేయాల్సివస్తోంది మరి!!

అలాగని రోజులను నిస్సారంగా నిస్తేజంగా నీరసంగా గడుపుతామా ఏమి! మరీ జల్సారాయుళ్లలా కాకపోయినా కూసింత గౌరవంగా బతగ్గలగాలి. బడాయిగా మూన్‌లైట్ భోజనాలు చేయలేకపోయినా ఇంట్లోనే పరిశుభ్రమైన ఆహారం తీసుకోగలగాలి. రోగాలొస్తే కార్పొరేట్ ఆసుపత్రులకు పోలేని మనం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. కొత్తగా ఆస్తులు పోగేయకపోయినా అప్పలు చేయకూడదు. అయితే అందుకు పొదుపు మంత్రం వేయాల్సిందే.

"మీ పిచ్చిగాని దీనికే అంతా తిరగబడిపోతుందా? అయినా ఏ ఖర్చు తగ్గించుకోవాలి? తిండి తినడం మానాలా! గుడ్డ కట్టడం మానాలా? అన్నీ ముఖ్యమైనవేకదా" అనడుగుతారేమో! ప్రతి పైసా తెలివిగా వెచ్చించాలని చెప్తున్నామంతే. అయినా ఖర్చు తగ్గించడమంటే పొదుపు చేయడమే కదా. అందుకే మాకు తెల్సిన కొన్ని చిట్కాలు మీకందిస్తున్నాం.

ప్రయత్నిస్తే పోయేదేమీ లేదు! ధరల దెబ్బ తప్ప!! ఇదే ఈ వారం అట్టమీది కథ. అందుకోండి మరి.

- కె. అంజన

పొదుపంటే దుబారా చేయకపోవడం. స్వీయ నియంత్రణ చేసుకోవడం. ఆర్థిక క్రమశిక్షణ. తమాషా ఏంటంటే ఆదాయంలో సగం తీసేస్తే ఆదా. అంటే పొదుపు. పొదుపు చేయకపోతే మన సొమ్ము పరాధీనమౌతుంది. అనుకోకుండా ఏదైనా ఒక ఖర్చు వచ్చిపడిందంటే చాలు. నానా కష్టాలు పడాల్సి వస్తోంది. అందుకే కలిమిలేములతో సంబంధం లేకుండా పొదుపు మంత్రం పఠించాల్సిందే. అయితే ఈ విషయంలో చీమలు, తేనెటీగలను మనం ఆదర్శంగా తీసుకోవచ్చు. అంత చిన్ని ప్రాణులైనా ఆహారాన్ని ఎలా సేకరించగలుగుతున్నాయంటే... రాణి ఈగ, చీమ పెద్ద చెప్పినట్టు వినడం వల్ల. ఆ మాటకు కట్టుబడడం వల్ల. మనం కూడా కుటుంబం అంతా కలిసికట్టుగా పొదుపు చేయాలనుకుని పాటిస్తే ఫలితం తప్పకుండా కనబడుతుంది. కాదంటారా!

నెలవారీ బడ్జెట్

'బడ్జెట్ వేయడానికి ఇదేమన్నా రాష్ట్ర ప్రభుత్వమా? కేంద్ర ప్రభుత్వమా? ఇల్లండీ' అనుకోకండి. ఇల్లు నడపడం చిన్న విషయమేం కాదు. దాదాపు ప్రభుత్వ నిర్వహణతో సమానం. అందుకే నెలవారీ బడ్జెట్ తప్పనిసరిగా వేయాలి. నెల తిరిగేసరికి మనకయ్యే ఖర్చులు, వచ్చే ఆదాయాలు రాసి బేరీజు వేసుకోవాలి. ఇంటి అద్దె, ఉప్పు, పప్పు, పాలు, కిరాణా సామాను, సినిమా బిల్లు, కేబుల్, ఫోన్ ఖర్చులు... ఎంత పెట్టగలమో రాసుకోవాలి. అలాగే ప్రతి రోజూ మనం చేసిన ఖర్చు కూడా రాసుకోవాలి. కొద్దిరోజులు ఇలా రాశాక తిరిగి చూసుకుంటే ఏవి అనవసరపు ఖర్చులో, ఏవి అవసరమైన ఖర్చులో, వేటిని తగ్గించుకోవచ్చో స్పష్టంగా కాగితం మీద కళ్లకు కనిపిస్తుంది. అనవసరమైనవాటిని నిర్దాక్షిణ్యంగా కత్తిరిస్తే సరి. మన బడ్జెట్ ప్లాన్ ఫలిస్తుంది. నెలసరి బడ్జెట్ రాసుకోకుండా అనవసరపు ఖర్చులు తగ్గించడం అసాధ్యమని మరువకూడదు.

పచారీ బిల్లు



తెల్లారి లేస్తే చాలు! పనిబడేది కిరాణా కొట్టుతోనే!! ఈ చేతులమీదగా ఎన్ని కొంటామో. ఎన్నెన్ని డబ్బులు ఖర్చు చేస్తామో. అలాంటి పచారీ సరుకులను కూసింత లాభదాయకంగా తీసుకోవడం ఎలాగో చెప్పుకోకపోతే ఎలా? కిరాణా వస్తువులను రిటైల్ షాపుల్లో కొంటే డిస్కౌంట్ ఇస్తారు. అలాగే నెల సరుకులు కొనబోయే ముందు గతనెలలో కొని మిగిలిపోయినవి ఏమైనా వున్నాయేమో చెక్ చేసుకోవాలి. కొన్ని వస్తువులు ఒకటి రెండు నెలలకు మించి నిల్వ వుండవు. పైగా మనం వేటిని ఎక్కువగా ఉపయోగిస్తున్నామో, వేటిని అస్సలు వాడడంలేదో కూడా తెలుస్తుంది. అనవసరంగా వాటిని కొనుక్కొచ్చి డబ్బాల్లో పెట్టి పుచ్చుబట్టించేకంటే కొనకపోవడమే బెటర్‌కదా. అలాగే సరుకులకు వెళ్లబోయేముందు శుభ్రంగా కడుపునిండా తిని బయలుదేరాలి. ఖాళీ కడుపుతో వెళితే ఆకలిమీద వుండి ఎక్కువ సామాను కొనేసే ప్రమాదముంది.

వంటింటి పొదుపు

మన ఖర్చుల్లో ఎక్కువశాతం వంటింటికి సంబంధించినవే వుంటాయి. వంటింటి బడ్జెట్‌ను నియంత్రించడం సులభమే. కాకపోతే దానికోసం కాస్త బుర్ర ఉపయోగించాలంతే. వంటింటికి అవసరమైన పచారీ సరుకుల గురించి చెప్పేసుకున్నాం. ఇక కూరగాయల సంగతి చూద్దాం. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని చూస్తే మన బడ్జెట్‌లో వీటి పాత్ర తక్కువ కాదని అర్థమౌతుంది. అటువంటప్పుడు వాటి గురించి కూడా కూసింత జాగ్రత్త తీసుకోవాలికదా.

కనీసం వారంలో ఒక రోజైనా కూరగాయలు కొనడానికి కేటాయించాలి. ఆ పనికి ప్రత్యేకంగా గంటో రెండు గంటలో వెచ్చించాలి. అదీ రైతుబజార్‌లో అయితే మరీ మంచిది. తాజాగా వుంటాయి. చవగ్గానూ అందుతాయి. అలా కుదరని పక్షంలో ముందుగా కూరగాయల మార్కెట్ అంతా ఒక చుట్టు చుట్టి ఎక్కడ ఏది చవగ్గా వుందో పరిశీలించి కొనుగోలు చేయాలి. రద్దీగా వున్న చోటగాక జనాలు పల్చగా వున్న చోటైతే మనం బేరమాడ్డానికి వీలుంటుంది. జనాలు గుమిగూడిన చోట ఒకరికి ధర తగ్గిస్తే అందరికీ అదే రేటుకి వస్తుందని తగ్గరుకాక తగ్గరు. సీజనల్ కూరగాయలకే మన ఓటు వేయాలి. అవైతే చవగ్గా అందుతాయి. కాబట్టి తక్కువ మొత్తానికి ఎక్కువ పరిమాణంలో తీసుకోవచ్చు. అదే ఖరీదైన కూరగాయలైతే కొద్దిగానే తీసుకెళ్లాల్సి వస్తుంది. అటువంటివాటి జోలికి తాత్కాలికంగా వెళ్లకపోవడమే మంచిది. అవసరమైనన్ని కూరగాయలు కొనడమే తెలివైన పని. ఊరకే బుట్ట నిండా తెచ్చేసి వడలిపోతున్నాయని వండేసి... తినలేక పారేసి... ఇవన్నీ అవసరమా! ఒక్కసారి మనం పడవేసే కూర, అన్నం... ఏదైనా సరే అంత వండడానికి ఎంత ఖర్చవుతుందో లెక్క వేశామంటే... రెండవసారి మనకు తెలియకుండానే జాగ్రత్త పడతాం.

వంటింట్లో గ్యాస్ ఆదా సంగతి మరవకూడదు. కుక్కర్ వాడాలి. వెడల్పాటి పాత్రలనే ఉపయోగించాలి. ఏదైనా వండేటప్పుడు మూతలు తప్పనిసరిగా పెట్టాలి. పని అయిపోయిన వెంటనే రెగ్యులేటర్ దగ్గర ఆఫ్ చేయాలి. బర్నర్లు శుభ్రంగా వుంచుకోవాలి. బర్నర్లు, రెగ్యులేటర్ దగ్గర గ్యాస్ లీక్ కాకుండా చూసుకోవాలి.

పెట్రోల్ ఆదా!

బండి నడుస్తూ వుంటే... ట్యాంకులో పెట్రోలు తగ్గుతూ వుంటే... పర్సులో పైసలకు కాళ్లొచ్చినట్టే. అందుకే కారు, బైక్, స్కూటర్, మోపెడ్ ఏదైనా కానివ్వండి... వాటికి కూసింత విశ్రాంతినిద్దాం. కాలేజీ, ఆఫీసు, దుకాణం...గమ్యం ఏదైనా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌లో వెళ్లడం అలవాటు చేసుకుందాం. కూరగాయలకు, సరకులకు, మందులకు, ఏటిఎంలో డబ్బులకు... సరదాగా నడిచి వెళ్లడం నయం. పెట్రోలుకు పెట్రోలు ఆదా. వంటికీ వ్యాయామం అవుతుంది. నాలుగైదు పనులు ఒకేసారి చేయాల్సి వచ్చినప్పుడు వెనక్కి ముందుకి పోకుండా ముందే

షాపింగ్ ఖర్చు

మన బడ్జెట్‌లో ఈ ఖర్చూ తక్కువేంకాదు. తగ్గించడం అంత సులభమేం కాకపోయినా మన ప్రయత్నం మనం చేయాలి. మొదట షాపింగ్‌కి వెళ్లబోయేముందే అసలు మనం ఏం కొనడానికి బయలుదేరామో. అందుకు ఎంత ఖర్చు పెట్టగలమో, ఎంత ఖర్చు అవుతుందో ఒక అంచనాకు వచ్చి ... అంతే డబ్బు తీసుకెళ్లడం మంచిది. అంతకన్నా ఎక్కువ తీసుకెళ్లామో అంతేసంగతులు. ముఖ్యంగా అవసరం లేకపోయినా చూసిన వెంటనే చలించిపోయి కొనేసేవారికి ఇది వర్తిస్తుంది. కొందరు ఇరుగుపొరుగువారో, స్నేహితులో తోడు రమ్మన్నారని వెళతారు. కంటికి నచ్చిందంటే చాలు! పక్కవాళ్ల దగ్గర అరువు చేసి మరీ కొనేస్తారు. ఇది కూడదు. అలాగే బ్రాండెడ్ బట్టలే వాడాలి అన్న నియమమేమైనా వుంటే తీసేయాలి. బ్రాండ్ క్రేజ్ నుంచి బయటపడాలి. అత్యవసరమైనవి, అవసరమైనవి మాత్రమే కొనుక్కోవాలి. రెడీమేడ్ బట్టలు తీసుకునేటప్పుడు మరో జాగ్రత్త తీసుకోవాలి. సైజు నెంబరు తెలిసినా ఎవరికి వారు వేసుకుని చూసి రంగులు, మోడళ్లు నప్పితేనే తీసుకోవాలి. అలా కాకుండా తీరా ఇంటికి తీసుకెళ్లాక వారికి నచ్చక షాపులో తిరిగితీసుకోక నచ్చని డ్రస్సు వేసుకోలేక డబ్బు వృధా చేశామని బాధపడేకంటే ముందు చెప్పుకున్నట్టు చేయడమే నయం కదా.

పైగా షాపింగ్ ఎప్పుడూ మనసు ప్రశాంతంగా వున్నప్పుడే చేయాలి. ఆఫీసు అయిపోయాకో, ఆకలితో నకనకలాడేప్పుడో చేస్తే మనకే నష్టం. ఓపిగ్గా బేరమాడలేం. బట్టల నాణ్యతను పరిశీలించలేము. ఏదో ఒక పనై పోతుందన్నట్టు నామకః పూర్తిచేయాల్సివస్తుంది. షాపుల్లో మిగిలిపోయిన పీలిక బట్టలను (ఎండ్ మెటీరియల్) చవగ్గా కొని స్కర్టులు, టాప్స్, సూట్స్ కుట్టించుకోవచ్చు. అలాగే సాదా చీరలు తీసుకొని అద్దాలు, ఎంబ్రాయిడరీలు, లేసులు, ప్యాచ్‌వర్క్ చేయించుకుంటే సూపర్‌గుంటాయి. ఖరీదైన బట్టలు కూడా వీటిముందు వెలవెలపోతాయంటే నమ్మండి.

అలాగే అప్పుడప్పుడు ఆఫర్లు ఇస్తుంటారు. మనం వాటి బుట్టలో పడితే ఇంతే సంగతులు. ఒకటి కొంటే ఒకటి ఉచితం, 50 శాతం తగ్గింపు అని బ్యానర్లు పెడుతుంటారు. ఇలాంటివి తీసుకునేటప్పుడు ఒక జాగ్రత్త పాటించాలి. సదరు వస్తువు బయట అంతకంటే ఎక్కువ ధర పలుకుతుంది అనుకుంటనే తీసుకోవాలి.



ఏరియాని బట్టి వరుసక్రమంలో పనులు పూర్తిచేసుకుంటే సరి. ఎక్కువ స్పీడ్‌లో వెళితే మైలేజ్ తగ్గుతుంది. మినిమమ్ స్పీడ్‌లో వెళితే నయం. అలాగే బండి లగేజీ తగ్గించాలి. గేర్ల బండయితే సాధ్యమైనంత వరకు టాప్ గేర్‌లో వెళ్లడమే ఉత్తమం. అయితే స్లో చేసినప్పుడు మాత్రం 2 లేదా 3 గేర్లలో వెళితే బెటర్. బ్రేకులు ఊరకే వేసేయకూడదు. గేర్లు టపటపా మార్చేయకూడదు. డౌన్‌కి వెళ్లేప్పుడు ఇంజన్ ఆపొచ్చు. పెట్రోల్ ట్యాంక్ మూత బాగా బిగుతుగా వుందో లేదో చూసుకుని బిగించాలి. మూత ఏమాత్రం లూజుగా వున్నా ఎండకు పెట్రోల్ ఆవిరైపోతుంది. బండితో పని లేదు అనుకుని ఇంట్లో స్టాండ్ వేశాక ఆయిల్ కూడా ఆపేయాలి. ఎక్కడైనా లీకేజీ వుంటే బొట్టుబొట్టుగా కారకుండా ఈ జాగ్రత్త అన్నమాట.

ఫోన్ బిల్లుకు బ్రేక్

రోడ్డుమీద నడిచేటప్పుడు ఒకసారి పరిశీలనగా చూడండి. దాదాపు ప్రతి ఒక్కరి దగ్గరా ఫోన్ కనిపిస్తుంది. ఎక్కువశాతం మాట్లాడుతూనే నడుస్తూ, బండి నడుపుతూ కనిపిస్తారు. దాన్నిబట్టే ఫోన్ బిల్లు ఎంతవుతుందో ఊహించుకోవచ్చు. 'హలో' అంటూ మొదలెట్టి ఉబుసుపోక చెప్పుకునే కబుర్లకు అంతమే వుండదు. గంటలు నిమిషాల్లా గడిచిపోతుంటాయి. సంభాషణ మాత్రం నడుస్తూనే వుంటుంది. ఇంత చేసినా... ఫోన్ పెట్టేశాక 'అరె... ఆ విషయం చెప్పడం మర్చిపోయానే!' అనుకుంటారు కొందరు. అందుకే అవసరమైన విషయాలను, చెప్పాలనుకున్న అంశాలను ముందుగానే పేపర్ మీద రాసుకుని ఫోన్ చేస్తే సరిపోతుంది. అప్పుడు చేంతాడంత ఫోను బిల్లు రాదు.

కరెంటు బిల్లు కట్‌చేద్దామిలా

కరెంటు బిల్లు జేబుకు చిల్లు పెట్టేలా వుండకూడదనే ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అయితే ఆచరణలో మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా నడుచుకుంటారు. ఇంట్లో ఎన్ని లైట్లు వుంటే అన్ని లైట్లు వెలుగుతుంటాయి. అన్ని ఫ్యాన్లు తిరుగుతూనే వుంటాయి. చూసినా చూడకపోయినా టీవీ మోగుతూనే వుంటుంది. మరలాంటప్పుడు కరెంటు బిల్లు తక్కువ ఎలా వస్తుంది? అందుకే విద్యుత్ పరికరాలను ఉపయోగించేటప్పుడు పాటించాల్సిన చిట్కాలను చూద్దాం.

గదిలో అవసరమైతేనే లైటు వేసుకోవాలి. పని అయిపోగానే తీసేయాలి.

బల్బులు తీసివేసి ట్యూబులైట్లు, ఫ్లోరొసెంట్ లైట్లను బిగించాలి.

పగటిపూట సహజమైన వెలుతురు వచ్చేలా పల్చటి రంగు కర్టెన్లను వాడాలి. అంతేకానీ ముదురు రంగు కర్టెన్లు వేసి లైట్లు వేసుకోకూడదు.

పూర్తిగా తడి ఆరిన బట్టలనే ఇస్త్రీ చేయాలి.

ఫ్రిజ్ తలుపులు మాటిమాటికీ తీయకూడదు. ఎక్కువసేపు తెరిచి వుంచకూడదు. ఫ్రిజ్జుకు, గోడకు మధ్యలో ఖాళీ వుండేలా చూడాలి. ఫ్రిజ్‌లో ఊరకే అన్నీ కుక్కేయకూడదు. క్రమం తప్పకుండా డీఫ్రాస్ట్ చేస్తుండాలి. తలుపులు గాలి చొరబడని విధంగా వున్నాయో లేదో చూసుకోవాలి. ఎక్కువగా ఉపయోగించే పదార్థాలకు చిన్న క్యాబిన్లను వాడితే సరి. బాగా వేడి పదార్థాలను ఫ్రిజ్‌లో పెట్టకూడదు. వీటన్నిటిలోనూ సూత్రం ఒకటే పదే పదే వేడిగాలి రిఫ్రిజిరేటర్ లోపలికి వెళితే చల్లబడడానికి సమయం పడుతుంది. దానికి కాస్త కరెంటు ఖర్చవుతుంది.

పూర్తి లోడ్ బట్టలు వుంటేనే వాషింగ్ మెషీన్ వేయాలి. ఉతకడం అయ్యాక డ్రయ్యర్‌లో వేసేకంటే హాయిగా ఎండలో వేస్తే సరి.

కంప్యూటర్ మానిటర్‌కి సంబంధించి ఐదు నిమిషాలపాటు ఉపయోగించకపోతే పవర్ ఆఫ్ చేసే ఆప్షన్ పెట్టుకుంటే ...కరెంట్ ఆదా అవుతుంది. అలాగే హార్డ్ డిస్క్ ఆటోమేటిక్‌గా ఆఫ్ అయ్యేలా పెట్టుకోవచ్చు. సిఆర్‌టి మోనిటర్ కరెంటు ఎక్కువ లాగుతుంది. ఎల్‌సిడి మోనిటర్ ద్వారా తక్కువ పవర్ ఖర్చవుతుంది.

ఆరోగ్య బిల్

ఆరోగ్యంగా వుంటే రోగాలు మన జోలికి రావు. అప్పుడు ఆసుపత్రులకు వెళ్లాల్సిన పనేముంది! మరి ఆరోగ్యంగా వుండాలంటే... మంచి ఆహారం తీసుకోవాలి. అదీ సమయానికి తినాలి. తగినంత వ్యాయామం చేయాలి. రోజుకు కనీసం ఒక అర్ధగంట తప్పనిసరిగా నడిచి తీరాలి. బయటి ఫుడ్డుకు చెక్ పెట్టాలి. అప్పుడు మనకు హెల్త్ బిల్లు తగ్గుతుంది. మరి ఖర్చు తగ్గడమంటే... ఆదానే కదా.

బతుకు 'ప్రియమై'...ధరల పోటుతో నలిగిపోతున్న సామాన్యులం కనుక బడ్జెట్ పద్మనాభం అవతారం ఎత్తాల్సిందే. ధరలతో జీవన పోరాటం నడపాల్సిందే. పొదుపు మంత్రం పఠించాల్సిందే. బెస్టాఫ్ లక్.

★

బయటి ఫుడ్డా!

వెంటనే తల అడ్డంగా తిప్పేయండి. చక్కగా ఆఫీసుకైనా, కాలేజీకైనా ఇంటి వంట తీసుకెళ్లడం మంచిది. పోషకవిలువల దృష్టితో చూసినా, ఖర్చు దృష్టితో చూసినా .... ఆరోగ్యానికైనా, ఆదాయానికైనా. ఏ రీత్యా చూసుకున్నా ఇంటి భోజనానికే మన ఓటు వేయాలి. పైగా హోటళ్లలో మసాలా దట్టిస్తారు. అది మంచిదికాదు. ఇంకా... అక్కడకు నడుచుకుంటూ వెళ్లంకదా. బైకో, స్కూటరో ఎక్కేస్తాం. అదొక అదనపు ఆవదం. అలాగే సరదాగా స్నేహితులతో కబుర్లు చెప్పుకుంటూ అలా చాయ్ షాప్ దగ్గరకెళ్లిపోతారు. టీనో, కాఫీనో జుర్రేసి పనిలో పనిగా ఒక సిగరెట్ ముట్టించేసి దమ్ము లాగుతూ తిరిగి వస్తారు. ఇది కూడా కూడనిదే. అదే ఆ డబ్బుతో ఇంటి దగ్గర ఎన్ని కాఫీలు/ టీలు, టిఫిన్లు తయారుచేసుకోవచ్చో ఊహించుకోండి!

అంతరిక్షంలో అంతులేని బిలాలు

అంతరిక్షంలో నక్షత్రాలు ఒంటరిగా ఉండవు. సూర్యుడు, ఇంకా కొన్ని నక్షత్రాలు మినహా అవి జంటగా ఒక దాని చుట్టూ మరొకటి పరిభ్రమిస్తూ ఉంటాయి. అటువంటి జంట నక్షత్రాలలో ఒకటి శ్యామబిలంగా మారినా మిగిలినది దాని చుట్టూ పరిభ్రమిస్తుంది (వాటి మధ్య గురుత్వాకర్షణ శక్తికి అతీతమైన దూరం ఉంటుంది). మిగిలిన నక్షత్రం చనిపోయే దశకు వచ్చేసరికి అది పరిమాణంలో విపరీతంగా పెరిగిపోతుంది. దానిని సూపర్ జెయింట్ స్టార్ అంటారు. అది మన సూర్యుడి కన్నా వందల రెట్లు పెద్దగా మారుతుంది.

ఈ అనంత విశ్వంలో అనేక నక్షత్రాలు జన్మిస్తూ ఉంటాయి. కొంత కాలానికి అవి అంతరించి పోతుంటాయి. ఈ కార్యక్రమం నిత్యం జరుగుతూనే ఉంటుంది. ఒక భారీ నక్షత్రం చనిపోయినప్పుడు అదృశ్యమైపోతుంది. ఆ ప్రదేశం విపరీతమైన ఆకర్షక శక్తి కలిగి ఉంటుంది. అది ఎంతటి శక్తి అంటే, దాని ప్రభావం నుండి ఏదీ -ఏదీ తప్పించుకోజాలదు. చివరికి కాంతి కూడా నక్షత్రం అదృశ్యమైన ప్రదేశం నుండి తప్పించుకోదు. ఆకర్షితమవుతుంది. అందువల్ల ఆ ప్రదేశం నల్లగా అగుపిస్తుంది. అక్కడి నుండి కాంతి ప్రసరించదు. ఎటువంటి రేడియేషనూ వెలువడదు. అందువల్ల ఎంతటి శక్తివంతమైన టెలిస్కోపులైనా దాని వివరాలు గుర్తించలేవు. దానినే శ్యామబిలం (బ్లాక్ హోల్) అంటారు. బ్లాక్ హోల్‌లో అపారమైన పదార్థం అతి సూక్ష్మ పరిమాణంలో కుంచించుకుపోతుంది. ఒకవేళ భూగ్రహం కూడా బ్లాక్‌హోల్ స్థాయికి చేరాలంటే అంతటి గ్రహం ఒక చిన్న గోళీలాగా కుంచించుకోవాలి! మన గెలాక్సీ అయిన పాలపుంతలో లక్షలాది శ్యామ బిలాలున్నాయని శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు.

అణుఇంధనం అయిపోవడం వల్ల ఒక భారీ నక్షత్రం తనలోకి తను కూరుకుపోతుంది. ఇంధనం లభించినంతకాలం నక్షత్రం మండుతూ, సహజంగా ఉన్న గురుత్వాకర్షణ శక్తికి వ్యతిరేకంగా బయటికి తోస్తుంది. ఎప్పుడైతే ఇంధనం అయిపోతుందో అప్పుడు లోపలి పీడనం తగ్గుతుంది. ఫలితంగా భారీ బరువుని ఆ నక్షత్రం భరించలేదు. ఆ సమయంలో నక్షత్రపు బాహ్య పొరలు విస్ఫోటనం చెందుతాయి. లోపలి పొరలు కూరుకుపోతాయి. అనూహ్యమైన గురుత్వాకర్షణ శక్తి వల్ల 15,000 కిలోమీటర్ల పరిధిలోగల పదార్థం ఒక్క క్షణంలో 15 కిలోమీటర్ల పరిధికి తగ్గిపోతుంది!

ఆ విధంగా సంకోచం చెందిన పదార్థం ఒక అణువులోని కేంద్రకం కన్నా సూక్ష్మంగా మారుతుంది. ఆ క్రమంలో కొన్ని మైళ్ల దూరంలోని పదార్థాలనూ, చివరికి కాంతిని కూడా తనలోకి లాగేసుకుంటుంది.

అయితే చనిపోయిన నక్షత్రాలన్నీ శ్యామ బిలాలుగా మారవు. భారీ పరిమాణమున్న నక్షత్రాలే బ్లాక్ హోల్స్ అవుతాయి.

మహా శక్తివంతమైన టెలిస్కోపులకు కూడా చిక్కని బ్లాక్‌హోల్స్ ఉనికి మనకెలా తెలుసు? శ్యామబిలాల ఊహ మహా శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ ప్రతిపాదించిన సాపేక్ష సిద్ధాంతం వల్ల జనించింది. ఆ సిద్ధాంతం వల్ల కూరుకుపోయిన నక్షత్రం వల్ల ఏర్పడిన శ్యామబిలం సూర్యుడి కంటే 1,00,000 రెట్లు తక్కువగా ఉంటుందని అంచనా వేశారు. అందువల్ల శ్యామబిలాన్ని గుర్తించడం చాలా కష్టం.



అంతరిక్షంలో నక్షత్రాలు ఒంటరిగా ఉండవు. సూర్యుడు, ఇంకా కొన్ని నక్షత్రాలు మినహా అవి జంటగా ఒక దాని చుట్టూ మరొకటి పరిభ్రమిస్తూ ఉంటాయి. అటువంటి జంట నక్షత్రాలలో ఒకటి శ్యామబిలంగా మారినా మిగిలినది దాని చుట్టూ పరిభ్రమిస్తుంది (వాటి మధ్య గురుత్వాకర్షణ శక్తికి అతీతమైన దూరం ఉంటుంది). మిగిలిన నక్షత్రం చనిపోయే దశకు వచ్చేసరికి అది పరిమాణంలో విపరీతంగా పెరిగిపోతుంది. దానిని సూపర్ జెయింట్ స్టార్ అంటారు. అది మన సూర్యుడి కన్నా వందల రెట్లు పెద్దగా మారుతుంది.

ఆ విధంగా పెరిగిన నక్షత్రపుటంచుల వెంబడి ఉన్న పదార్థాలన్నీ ఆ పక్కనే ఉన్న శ్యామ బిలంలోకి లాక్కోబడతాయి. నక్షత్రపు అంచుల వద్ద ఉండే వేడి వాయువులు సుడులు తిరుగుతూ శ్యామబిలంలోకి ఆకర్షితమవుతాయి. అలా లోనికి వెళ్లే వాయువులు మరింత వేడిగా (వేల మిలియన్ల డిగ్రీల వరకూ) మారి ఎక్స్‌రేలను విడుదల చేస్తాయి. ఆ ఎక్స్‌రేలే శ్యామబిలాలను పట్టిస్తాయి.

ఉహురు అనే అమెరికన్ ఎక్స్‌రే ఉపగ్రహం 1971లో సిగ్నస్ కాన్‌స్టెల్లేషన్‌లో ఎక్స్‌రేలను గుర్తించింది. అవి హెచ్‌డిఇ 226868 అనే నక్షత్రం నుండి వస్తున్నట్టు గమనించారు. కానీ నక్షత్రాలు ఎక్స్‌రేలు విడుదల చేయవని, వచ్చిన ఎక్స్ కిరణాలు ఒక అదృశ్యపదార్థం పరిసరాల నుండి వస్తున్నాయని తెలుసుకున్నారు. ఈ వివరాలతో ఆ అదృశ్య పదార్థమే బ్లాక్ హోల్‌గా నిర్ధారించారు.

అంతరిక్షమే అద్భుతమనుకుంటే దాని వివరాలు గుర్తించే విజ్ఞానం మరింత అద్భుతం

-రాజీవ్

కథ



ప్రక్షాళన!

-మొర్రి గోపి

‘భారతి అనాథాశ్రమం’ అన్న బోర్డు రాజేష్‌కు స్వాగతం పలికింది. ఇనుప గేటును తెరుచుకుని లోపలికి అడుగులు వేస్తున్న అతన్ని భారతి అన్న పేరు ఎందుకో మనసును కుదిపింది.

రాజేష్ జర్నలిజంలో డిప్లొమా చేసి ఓ ప్రముఖ పత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్నాడు.

“ఎవరు కావాలండీ!” అన్న యువతి పిలుపుతో రాజేష్ ఆలోచనలు ఆగిపోయాయి.

“ఇక్కడ గోపాలకృష్ణ గారిని కలవడానికి వచ్చానండీ! వారిని చూడాలి”

‘ఓ అయ్యగారా! లోపలకు రండి” ఆహ్వానించిందా యువతి. లోపలికి అడుగిడిన రాజేష్ వంక చూసి “రండీ!” చిరునవ్వుతో ఆహ్వానించాడు. లోపలకు వచ్చి కుర్చీలో కూర్చున్నాడు రాజేష్.

చక్కటి రూపం. తెల్లటి శరీరఛాయ. ఏడు పదుల వయసులో కూడా ఇంత అందంగా ఉన్న గోపాలకృష్ణను మనసులో అభినందించకుండా ఉండలేకపోయాడు రాజేష్.

“నమస్కారం! నా పేరు రాజేష్. నవోదయం పత్రిక జర్నలిస్టుని” వినయంగా చెప్పాడు రాజేష్.

“ఓ అలాగా! చెప్పండి మీకు నా గురించి ఏంకావాలి?” అడిగాడు గోపాలకృష్ణ.

“మీరు చాలా గొప్ప ధనవంతులు. ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చారు. ఇప్పుడు లక్షల ఆస్తిని అనాథాశ్రమాలకు వినియోగించి మీ ప్రేమ మార్గాన్ని, మంచితనాన్ని నిరూపించుకున్నారు. మీ గురించి నలుగురికి తెలియజేసి, మీ అడుగుజాడల్లో మరింత మందికి సేవ మార్గాల వైపు నడిపిస్తున్నారు. ఇంతటి అత్యున్నత స్థాయికి మీరు ఎలా ఎదగగలిగారో పాఠకులకు తెలియజేయాలని ఇలా వచ్చాను” అనునయంగా చెప్పాడు రాజేష్.

“చూడు బాబు! ఈ అనాథ శరణాలయం వెనుక ఓ దేవత కథ ఉంది. ఆ స్త్రీ మూర్తియే భారతి” అంటూ ఆగిపోయాడు గోపాలకృష్ణ.

“భారతి అంటే మీ మిస్సెస్సా” అడిగాడు రాజేష్.

“కాదు... నేను ప్రేమించి మోసం చేసిన ఓ అభాగ్యురాలు”

రాజేష్‌కు ఒక్కసారిగా ....

..... ఇదేమిటి ఇతను నిజాన్ని ఇంత నిర్భయంగా చెబుతున్నాడు. ఇతన్ని చూస్తుంటే ఉన్నతమైనటువంటి వ్యక్తిలా తోచాడు. తనకు బహుశా గోపాలకృష్ణ అన్న పేరు సార్థకుడేమో మనసులో అనుకుంటూ... ఇంకేమి చెబుతాడో విందామన్నట్టుగా ఆశ్చర్యంగా గోపాలకృష్ణ వైపు కళ్లార్పకుండా చూస్తుండిపోయాడు రాజేష్.

“ఏంటి బాబు! మేం చెప్పేది నీకు ఆశ్చర్యాన్ని కలిగించి ఉండవచ్చు. ఈ ప్రపంచానికి నేనొక ఉన్నతమైన వ్యక్తిని. ప్రేమ, సేవ మార్గంగా జీవిస్తున్నానని ఎంతో మంది అనుకుని ఉండవచ్చు. కానీ నాకు మాత్రమే తెలుసు నేను ఎటువంటి వాడినో... విధికి అందరూ ఒకటే.. వయసులో ఉన్నప్పుడు కౌమారం రేపే వెర్రి కోర్కెల సుడిలో కొట్టుమిట్టాడే యువకులలో నేనూ ఒకడిని... అందమైన జీవితాన్ని అనుభవించడానికి కాలేజీలో అడుగుపెట్టాను.

భారతి, నేను ఒకే కాలేజీలో చదువుకున్నాం. మూడు సంవత్సరాల డిగ్రీతోపాటు మా ప్రేమ కూడా సీనియారిటి సంపాదించుకుంది.

భారతి ఓ పేదింటి అమ్మాయి. అచ్చ తెలుగు అందం ఆమెది. ఆమెను చూస్తుంటే ఎవరికైనా మతి పోతుంది. నాకు కూడా అదే జరిగింది. సాంప్రదాయ కుటుంబం నుంచి వచ్చిందని మొదట్లోనే ఆమె ప్రవర్తనా సరళి ద్వారా తెలుసుకున్నాను. ఆమెను జాగ్రత్తగా డీల్ చెయ్యాలనుకున్నాను. అప్పుడే కాలేజీలో చేరి ఆర్నెల్లయింది.

“భారతి నేను నీకో విషయం చెప్పాలి” సన్నగా గొణుగుతున్న గోపాల్‌తో “చెప్పండి గోపాల్ ఏమిటది” అంది భారతి.

“భారతీ! నేను నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. నీవు కాదనవనే ధైర్యంతో చెబుతున్నాను” కొంచెం ధైర్యంగా అన్నాడు గోపాల్.

“సారీ గోపాల్! ప్రేమ, దోమ లాంటివి మా ఇంటా వంటా లేవు. దయచేసి ఈ విషయం గురించి మర్చిపొండి!” అంటూ వడివడిగా కాలేజీలోకి వెళ్లిపోయింది భారతి.

కాలం గడుస్తోంది. భారతిలో మార్పు ఏమైనా వస్తుందేమోనని ఎదురుచూశాను. కానీ ఆమెలో అలాంటిదేమీ కనపడలేదు. ఓసారి పార్కులో చూశాను... వెంటనే ఆమె దగ్గరికి వెళ్లి పార్కులో ఉన్న జంటలను చూపాను.... ఇటువంటివి కామనే అని చెప్పాను భారతితో. తను మాత్రం చదువు కోసమే వచ్చానని చెప్పింది. తన దగ్గర ఇంకోసారి ప్రేమ అనే ప్రస్తావన తెచ్చిపెడితే తమ మధ్య ఈ కొద్ది మాటల స్నేహం రద్దంది. నేను ఊరుకుండిపోయాను. కానీ నేను మాత్రం ఆమెను మర్చిపోలేకపోయాను.

♦♦♦

ఓసారి సుజాత.. పరుగుతో వచ్చింది. సుజాత భారతి బెస్ట్ ఫ్రెండ్. మా మధ్య జరిగిన విషయం ఆమెకు తెలుసు.

“ఏమిటి సుజాత ఏం జరిగింది?” ఆదుర్దాగా అడిగాను.

“భారతి కాలేజి మానేయడానికి సిద్ధపడింది” చెప్పింది సుజాత.

"ఏం ఎందుకు... " ఆదుర్దాగా అడిగాను.

"కాలేజీ ఫీజు కట్టాల్సిన ఆఖరుతేది ఈ రోజుతో అయిపోతుంది. తన దగ్గర అంత డబ్బు లేదు. వాళ్ల నాన్న అనుకున్న సమయానికి డబ్బు సర్దలేకపోయాడు. అందుకే కాలేజీ మాని ఏదైనా ఉద్యోగంలో చేరదామనుకుంటోంది" రొప్పుతూ చెప్పింది సుజాత.

వెంటనే ఆమె ఫీజు నేనే కట్టాను... బుక్స్ కూడా తెప్పించి ఇచ్చాను... ఈ సమయంలో నాకు ఏ దురుద్దేశమూ లేదని విన్నవించుకున్నాను. ఆ రోజే ఆమెలో నా పట్ల మొదటిసారిగా కృతజ్ఞతా భావం కనిపించింది. నాలోని మంచితనాన్ని గుర్తించింది. అలా ఇద్దరి మధ్యా ఏర్పడిన స్నేహం కాస్తా ప్రేమగా మారింది. ఫైనలియర్ పరీక్షలు అయిపోయాయి. చివరిసారిగా అందరం పార్టీ చేసుకోవాలని అనుకున్నదే తడవుగా పిక్నిక్ ప్రయాణం కట్టాం కాలేజీ బృందంతో. నా ప్రార్థన ఆలకించాడు ఆ దేవుడు. ఆ రోజు రాత్రి కూల్‌డ్రింక్‌లో మత్తుమందు కలిపి ఆమెకు ఇచ్చాను. అది తాగిన కొద్దిసేపటికి

"నాకేదో మత్తుగా ఉంది గోపాల్" అంటూ మైకంలోకి జారిపోతూ నా మీద వాలింది.

"గోపాల్ నా తలంతా గిర్రున తిరుగుతున్నట్టుగా ఉంది" ఇక ఆ తరువాత మాట్లాడడం ఆగిపోయింది ఆమె గొంతు.

ఆ క్షణంలో నాలో వేలకోట్ల కోరికలు అశ్వమేధాలై పరుగుపెట్టాయి.

తెల్లవారింది. ఆమెనెంత బతిమిలాడినా కన్నీళ్లు మాత్రం ఆగలేదు. నాకూ మొదటిసారిగా భయం, బాధ రెండూ కలిగాయి.

"నన్ను మోసం చేశావు గోపాల్, మోసం చేశావు..." అంటూ వెక్కివెక్కి ఏడుస్తూ నా గుండెల మీద వాలిపోయింది. ఆ నిమిషంలో నేను ఆమెకు అన్యాయం చేయకూడదని అనిపించింది.

ఆమె చివరిసారిగా నాతో అన్న మాటలు ఇప్పటికీ నా చెవిలో మారుమోగుతుంటాయి. "నన్ను అనాథని చేసిన నువ్వు అనాథగానే మిగిలిపోతావు" అంది. ఆ తరువాత కొన్ని రోజులకు ఆమెకు కాన్పు కష్టమై తల్లీ, బిడ్డా ఇద్దరూ మరణించారని తెలిసింది... బాధతో కృంగిపోయాను.

"ప్లీజ్ నన్ను నమ్ము భారతి! మా నాన్న గారితో చెప్పి మన పెళ్లికి ఒప్పిస్తాను. సరేనా... " అంటూ ఆమెను సముదాయించాను.

♦♦♦

"నీకేమైనా పిచ్చి పట్టిందా! ఓ పేదింటి పిల్లనా నువ్వు ప్రేమించింది. మన స్థితి ఏమిటో నీకు తెలియదా... సంఘంలో నాకున్న పరువు ప్రతిష్టలు ఎలాంటివో నీకు తెలుసు. అలాంటిది కూడుకీ, గుడ్డకీ పనికి రాని పిల్లని తీసుకొచ్చి ఈ ఇంటికి కోడలిని చేస్తానంటావా! మతి ఉండే మాట్లాడుతున్నావా?" కోపంతో ఊగిపోయాడు గోపాల్ తండ్రి పురుషోత్తమరావు.

"భారతికి అన్యాయం చేయలేను నాన్నా..." ధైర్యం తెచ్చుకుని అన్నాడు గోపాల్.

"భారతికి అన్యాయం చేయలేవు, కానీ ఇన్నాళ్లూ పెంచి పెద్దచేసిన తండ్రికి మాత్రం ద్రోహం చేయగలవు"

"లేదు నాన్నా... లేదు. మీరు నన్ను అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను" ప్రాధేయపడ్డాడు గోపాలకృష్ణ.

"అర్థం లేదు, పర్థం లేదు.. మనలాంటి వాళ్లకు ఇటువంటివి మామూలే. చూడు.. గోపాల్ ఆ పిల్లకి ఎంతోకొంత డబ్బు ఇచ్చి సర్దిచెప్పేయ్. కాదూ.. కూడదూ... అని గోల చేస్తే నే చూసుకుంటా" చెప్పి వెళ్లిపోయాడు పురుషోత్తమరావు.

♦♦♦

గోపాల్ రాకకోసం ఎంతగానో ఎదురుచూసింది భారతి. రోజులు గడిచిపోతున్నాయి. కొన్ని నెలలకు తెలిసింది... తను గర్భవతినని. ఇంట్లోవారికి విషయం తెలియగానే విషం తిని కుటుంబ సభ్యులందరూ మరణించారు. భారతి అనాథ అయింది. బంధువులెవరూ ఆమెకు చోటు ఇవ్వలేదు.. భారతి ఫ్రెండ్ సుజాత ద్వారా మా ఇల్లు వెతుక్కుంటూ వచ్చింది. అప్పుడే బయటికి వెళ్తున్న పురుషోత్తమరావు ఆమెను ముందుగా చూశాడు. భారతిని గుర్తించాడు. భారతి చేతిలో కొంత డబ్బు పెట్టి పిండాన్ని కరిగించుకోమని చెప్పాడు.

భారతి అక్కడే నిలబడి ఉన్న నావైపు చూసింది. ఆ చూపులు నాకు సిగ్గుగా అనిపించాయి. భారతి న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.

ఆమె చివరిసారిగా నాతో అన్న మాటలు ఇప్పటికీ నా చెవిలో మారుమోగుతుంటాయి. "నన్ను అనాథని చేసిన నువ్వు అనాథగానే మిగిలిపోతావు" అంది. ఆ తరువాత కొన్ని రోజులకు ఆమెకు కాన్పు కష్టమై తల్లీ, బిడ్డా ఇద్దరూ మరణించారని తెలిసింది... బాధతో కృంగిపోయాను.

♦♦♦

గౌరితో నా వివాహం వైభవంగా జరిపించారు నాన్నగారు. ఇద్దరు పిల్లలు కలిగారు. అప్పుడే భారతి బాధనుండి కోలుకుని భార్యాబిడ్డలతో ఆనందంగా గడుపుతున్న నాకు ఆమె పెట్టిన శాపం నా జీవితాన్ని కుదిపేసింది.

గౌరి తన తమ్ముడి పెళ్లికని కారులో పిల్లలతో బయలుదేరింది. నే తరువాత వస్తానని చెప్పి పంపించాను. దారి మధ్యలో ఓ లారీ వారి ప్రాణాలను బలితీసుకుంది. ఆ వార్త వినగానే మా నాన్నగారి గుండె ఆగిపోయింది. నేను అనాథనయ్యాను. భారతి జ్ఞాపకాలు నన్ను వెంటాడి వెక్కిరిస్తున్నాయి. చనిపోవాలని నిర్ణయించుకున్నాను. కారుని వేగంగా నడుపుతూ లారీకి యాక్సిడెంటు చేయబోయాను. తృటిలో తప్పిదం జరిగి పక్కనే ఉన్న గుట్టలో పడిపోయింది కారు. మృత్యువుకు కూడా కొరకాకుండా పోయానని తల్లడిల్లిపోయాను. అప్పుడే ఓ చిన్నారి ఏడుపు అక్కడ చెట్ల పొదలనుండి వినపడింది. వెళ్లి పొదల చాటునున్న బిడ్డను ఎత్తుకున్నాను. పసిపాప చాలా అందంగా ఉంది. ఎవరో తల్లి! కని అక్కడ పారేసిపోయింది. అవును మరి నాలాంటి ప్రబుద్ధులు చేసిన మోసానికి బలై బిడ్డలను అనాథలుగా చేస్తున్నారు. అప్పుడే నిర్ణయించుకున్నాను ఇలాంటి అనాథ బిడ్డలకు ఆశ్రమం కల్పించాలని. నేను చేసిన పాపానికి ప్రక్షాళణ చేసుకుందామని "భారతి" పేరు మీద అనాథాశ్రమాన్ని నెలకొల్పాను. ఈనాడు ఎందరో అనాథలకు ఆశ్రయం కల్పించి, విద్యాబుద్ధులు నేర్పించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నాను... ఈ లోకం దృష్టిలో నేనొక మహాత్ముణ్ణి. నాకు మాత్రమే తెలుసు నేనొక పాపాత్ముడినని... అంటూ కళ్లద్దాలను తీసి కళ్లు తుడుచుకున్నాడు గోపాలకృష్ణ.

రాజేష్ కళ్లు నీళ్లతో నిండిపోయాయి.

అక్కడ కొద్దిసేపు మౌనం నెలకొంది.

"చూడు... రాజేష్ ఈ విషయం నీ మనసులోనే ఉంచుకో. నీవు విన్నది కాదు.. అనుకున్నది రాయి" నింపాదిగా చెప్పాడు గోపాల్.

తప్పులు చేసినా సరిదిద్దుకునే వాళ్లు ఎంతమంది ఈ ప్రపంచంలో. పాపం చేసినందుకు బాధగా ఉన్నా ప్రక్షాళణ ప్రయోజనకరంగా ఉన్నందుకు గోపాలకృష్ణను అభినందించకుండా ఉండలేకపోయాడు రాజేష్.

★

చల్ల చల్లగా...

ఎంత మంచి పండో



గోళీల్లాంటి పళ్లు, చూడడానికి ముచ్చటగా వుంటాయి. వాటిని నోట్లో వేసుకుంటే రుచి, పచిలేని గోళీల్లాగే వుంటాయి. కానీ వాటిని ఒక్కసారి కొరికితే చాలు... వాటి మృదువైన కండలో నుండి తియ్యటి/పుల్లటి రసం నాలుకపై జారి, నోరంతా వ్యాపించి, అనిర్వచనీయ మధురానుభూతిని కలిగిస్తుంది. ఒక్కో పండూ నోట్లో వేసుకొని కొరుకుతూ, ఆ రసానుభూతిని అనుభవించడమే మన పని. ఎండాకాలంలో ఎక్కడపడితే అక్కడ కనిపించే ద్రాక్ష నిజంగా స్వర్గ ఫలమే. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం.

అతి ప్రాచీనమైన కాలం నుండీ సాగుచేస్తున్న పండ్లు ఏవంటే మేమే. క్రీస్తు పూర్వం ఐదువేల ఏళ్ల కిందటే మా సాగు ఆసియా ప్రాంతంలో జరిగేది. అయితే అప్పుడు మేము ఇప్పట్లా తినడానికి కాకుండా మధువు తయారీలో ఉపయోగపడే వారం. అ పని ఇప్పుడూ చేస్తున్నా, సరదాగా తినడానికి, తద్వారా మీకు తెలిసి సేద తీరడం, మీకు తెలియకుండా మీ ఆరోగ్యాన్ని మెరుగు పరచడం చేస్తున్నాం. ఇంకా ఇప్పుడు మాతో జామ్‌లు, జెల్లీలు, కిస్మిస్‌లు తయారుచేస్తున్నారు.

ప్రాచీన గ్రీకు, రోమన్ నాగరికతలలో మేము వైన్ తయారీకి పెట్టింది పేరు. క్రీస్తు శకం రెండవ శతాబ్దంలో జర్మనీలోని రైన్‌లోయలో కేవలం మధువు తయారీకే మమ్మల్ని ప్రత్యేకంగా సాగు చేసేవారు. అప్పటికే మేం సుమారు తొంభై వైరైటీలలో వుండేవారం. యూరోపియన్ల ద్వారా మేం అంతటా వ్యాపించాం. అమెరికాలో పదిహేడవ శతాబ్దంలో ప్రవేశించాం. అప్పుడు మెక్సికోలో కాలూనినా, వెంటనే కాలిఫోర్నియాలో స్థిరపడిపోయాం. మాకు ఎన్నో చీడపీడల దాడి సామాన్యం. అందులోనూ సాగులో విస్తృతంగా మందులు వాడవలసి వుంటుంది.

ఇక మనదేశంలోనూ మా చరిత్ర ఘనమైనదే. క్రీస్తుపూర్వం పదమూడు, పన్నెండు శతాబ్దాల మధ్య రచించబడిన సుశ్రుత సంహిత, చరక సంహితలలో మా ఔషధీయ లక్షణాల గురించి వివరణ వుంది. క్రీస్తు పూర్వం నాల్గవ శతాబ్దంలోని కౌటిల్యుడు అర్థశాస్త్రంలో కూడా మా సాగుకు అనువైన నేల ప్రస్తావన చేశాడు. హిమాలయ పర్వత పాదాల చెంత మేము అడవి రకాలుగా విస్తృతంగా పెరిగేవారం. అయితే సాగుచేసినా మా రకాల ప్రవేశం క్రీస్తు శకం పదమూడు వందల కాలంలో పర్షియన్ల ద్వారా జరిగింది. వారు మమ్మల్ని ఔరంగాబాద్‌లోని దౌలతాబాద్‌లో పరిచయం చేశారు. అక్కడినుండి క్రైస్తవ మిషనరీల ద్వారా మేము సాలెం, మధురై ప్రాంతాలకు పాకాం. ఇరవైయ్యవ శతాబ్దపు తొలి కాలంలో నిజాం మమ్మల్ని హైదరాబాద్ తీసుకువచ్చాడు.

మా చరిత్ర పక్కన పెడితే, అసలు మమ్మల్ని ఇష్టపడనివారు ఉండరంటే అతిశయోక్తికాదు. పిల్లల దగ్గరనుండి పెద్దల వరకు మమ్మల్ని చాలా ప్రియంగా తింటారు. ఇక మానుండి తీసిన మధువు మామూలు మందులా కాకుండా నిజంగా మందులానే పనిచేస్తుంది. గుండె ఆరోగ్యానికి ద్రాక్షరసం (మధువు) సేవించాలని అంటారు. ఫ్రెంచ్‌వారు ద్రాక్ష మద్యాన్ని (రెడ్‌వైన్) ఎక్కువగా సేవిస్తారు. వారి భోజనంలో కొవ్వు విపరీతంగా వుంటుంది. అయినా వారు గుండె జబ్బుల బారిన పడకపోవడమే కాదు, దీర్ఘకాలం జీవిస్తారు కూడా. అందుకు కారణం వారు తాగే రెడ్‌వైన్ అని ఇప్పుడు పరిశోధకులు అంటున్నారు. ప్రాచీన గ్రీకులు, రోమన్లు ద్రాక్షరసానికి దైవత్వాన్ని ఆపాదిస్తే, నవీన ఫ్రెంచ్‌వారు వైన్ తయారీని కళ స్థాయికి తీసుకెళ్లారు. ఈనాటికీ ప్రపంచంలో అత్యున్నత ద్రాక్షమద్యం ఫ్రెంచ్‌వారి తయారీనే.

స్థూలంగా అమెరికన్, యూరోపియన్, ఫ్రెంచ్ రకాలుగా మమ్మల్ని వర్ణించినా, మాలో యాభై జాతులు, సుమారు ఎనిమిది వేల రకాలు వున్నాయి. వాటిలో దాదాపు అయిదారు వందల రకాలు బాగా ప్రాచుర్యం పొందాయి. అవన్నీ సంకర జాతి రకాలే. ఒకప్పుడు మీకూ అనాబ్ షాహి అనే రకం బాగా లభించేది. చిన్న సైజు ఉసిరి కాయంత ఉండే ఆ రకం ద్రాక్ష ఇప్పుడు దాదాపు కనుమరుగై పోయింది. వాటిలో గింజలుండేవి. ద్రాక్షలో గింజలు పంటికింద రాయిలా రుచిని దెబ్బతీస్తాయని, గింజలులేని రకాల రూపకల్పన జరిగింది. ఇప్పుడైతే విత్తులేని ద్రాక్షలే ఎక్కువ కనిపిస్తాయి. అప్పట్లో గింజల్ని ఊసేస్తే, ఇప్పుడు తొక్కల్ని ఊస్తున్నారు. ప్రస్తుతం థామ్సన్ సీడ్లెస్, రెడ్ ఫ్లేం వంటివి కనిపిస్తాయి. నిజానికి మా తొక్కలోనే బోలెడు పోషక పదార్థాలు వున్నాయి. కానీ అది కాస్త వగరుగా వుండడం వల్ల ఊయవలసి వస్తుంది. అయితే మా సాగులో రసాయన మందులు విపరీతంగా వాడతారని చెప్పాను కదూ. ఆ మందులన్నీ తొక్కపై పేరుకుపోయి వుంటాయి. అందువల్ల తొక్కను తినకపోవడమే మంచిది. కానీ, ద్రాక్ష కొన్న తర్వాత వాటిని ఉప్పు కలిపిన నీళ్లలో ఓ అరగంట నానబెట్టి కడిగి తింటే ఇబ్బంది వుండదు.

కొనేటప్పుడు...

మమ్మల్ని కొనేప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మేము చెట్టు నుండి కోసిన తర్వాత మగ్గము. కాస్త పచ్చివి తీసుకుంటే రెండు మూడు రోజులకి మగ్గుతామని అనుకోవద్దు. మేము వడలిపోతామే తప్ప మగ్గం.

- వడలి ఉన్న గుత్తులను తీసుకోవద్దు. తాజాగా, నవనవలాడే పళ్లు వున్న గుత్తులే శ్రేష్ఠం.
- గుత్తిని పట్టుకుని విదిలిస్తే ఎక్కువ పళ్లు రాలితే అది బలమైన గుత్తి కాదని తెలుసుకోవాలి.
- మాలో చక్కెర శాతం ఎక్కువ కాబట్టి బంకగా, దెబ్బతిన్న కాయలున్న గుత్తులలో బ్యాక్టీరియా వుంటుంది.
- కొన్ని గుత్తులు బూజుపట్టి వుంటాయి. అవి తీసుకోవద్దు.
- బాగా కడిగితే తొక్కతో సహా తినడం మంచిది.
- ఈగలు వాలితే వెంటనే పళ్లని మళ్లీ కడిగి తినాలి.

ఉపయోగాలు

మాలో ఉండే పోషక పదార్థాల వల్ల మీకు ఎన్నో లాభాలు వున్నాయి. రక్తప్రసరణ మెరుగుపడుతుంది. మూత్రపిండాల పనితనం పెరుగుతుంది. కిడ్నీలలో రాళ్లు ఏర్పడవు. అజీర్తి, మల బద్ధకం తగ్గుతుంది. నోరు, గొంతు ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి.

మాలోని అనేక విటమిన్లు, ఖనిజాలు మీ ఆరోగ్యానికి పూర్తి రక్షణ కలిగిస్తాయి.

ఏనుగు బతికినా చచ్చినా విలువే అన్నట్లు మేము ఎండిన తర్వాత కిస్మిస్‌గా కూడా మా పోషక విలువలను కోల్పోము. కేవలం నీటిని తప్ప.

మాలోని పాలిఫినాల్‌లు కొలెస్ట్రాల్‌ని అదుపు చేయడంలో, క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో సహకరిస్తాయి.

మాలోని సోడియం, కొవ్వు పదార్థాలు చాలా తక్కువ. విటమిన్ సి, కే చాలా ఎక్కువ.

వైన్

ద్రాక్షరసం(వైన్)లో రెండు రకాలున్నాయి. రెడ్‌వైన్ ఇంకా వైట్‌వైన్. నీలం ద్రాక్షల నుండి ఎరుపు వైన్ చేస్తే, పచ్చ రకాల నుండి వైట్‌వైన్ చేస్తారు. యూరోపియన్లు భోజనంలో మంచి నీళ్ల బదులు రెడ్‌వైన్ తాగడం పరిపాటే. అందులో ఆల్కహాల్ శాతం తక్కువగా వుండి ఇతర మద్యాల ప్రభావాన్ని కలిగించదు.

- డా॥విజయ్

హ్యాపీ కాదు టోపీ మీల్స్

'అమ్మా నాన్నా... నాకు మంచి ర్యాంకు వస్తే సెలవుల్లో వారానికి ఒకసారి నన్ను మెక్‌డోనాల్డ్స్ రెస్టారెంట్‌కు తీసుకు వెళ్లాలి' వాంఛను వెలిబుచ్చటం కంటే ర్యాంక్ తెచ్చుకున్నందుకు ప్రతిఫలంగా మీరది చెయ్యాలి అన్న ఆదేశంగా మాకు ధ్వనించింది.

'ర్యాంకు రాకపోతే.....'

'ర్యాంకు రాకపోతే నాకు సెలవుల్లో ఏమీ కొనిపెట్టరా?'

'అది కాదు నాన్నా.....'

'నాకనవసరం. మెక్‌డోనాల్డ్స్‌లో హ్యాపీ మీల్స్ మీరు తెస్తారా, నన్ను తీసుకు వెళతారా?'

సరే అంటే వాగ్దానానికి కట్టుబడాలి, లేదంటే సరిగా చదవకపోతే ర్యాంకు ఎక్కడ రాదోనని భయం. మావాడికి ర్యాంకు తగ్గితే మాకంటే పక్కింటి వాళ్లు 'అయ్యో ర్యాంక్ తగ్గిందా?' అని ఎక్కడ సానుభూతి చూపుతారోనని సిగ్గు. ఈ రోజు నూటికి తొంభై తొమ్మిది శాతం తలిదండ్రులకు ఎదురవుతున్న సమస్య ఇది అంటే అతిశయోక్తి కాదు. మీరనవచ్చు ప్రతిచోటా మెక్‌డోనాల్డ్స్ రెస్టారెంట్లు ఉంటాయా అని. ఎంత చెట్టుకు అంతగాలి. ఏ ఊరికి తగ్గట్లుగా ఆ వూరిలో చేతి చమురు వదిలించే దుకాణాలు, హోటళ్లు ఉంటాయి. అవి లేని చోట లేవని ఒకవేళ తప్పించుకున్నా 'ఇందులేవను అందేకలవను సందేహము వలదు ఏ సందు ఇంటను చూసినా అందందు కలవు' అంటాయి 24 గంటల టీవీ ఛానల్స్. వాటిలో వచ్చే ప్రకటనలను చూడకుండా పిల్లలను నివారించలేం కదా. 'ఛీ మనం ఈ దరిద్రపు ఊళ్లో పుట్టాం. ఇక్కడ మెక్‌డోనాల్డ్స్ షాపు లేదు కదా' అని అనుకోకుండా వుండరు. చిన్న నాటి నుంచే అలాంటివి కావాలనే బలమైన కోరిక, పట్టణాలకు వచ్చిన తరువాత అణుచుకున్న వాటికోసం విచ్చలవిడితన ప్రవర్తనను నిరోధించగలిగిన తలిదండ్రులెంతమంది?

ఇంతకూ చెప్పవచ్చేదేమంటే పిల్లల ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా తలిదండ్రులు తమ వాంఛలను పిల్లలపై రుద్ది టార్గెట్లు నిర్ణయిస్తే వారు కూడా బదులు తీర్చుకుంటారు. ఒక విధంగా చెప్పాలంటే ఇదంతా ఒక విషవలయం.

ఒకప్పుడు లక్షాధికారి అంటే సమాజంలో గొప్ప. అందుకే ఆనాడు ఆ పేరుతో సినిమా వచ్చింది. ఈ రోజు బిలియనీర్ నుంచి ట్రిలియనీర్ వరకు రేంజి పెరిగిపోయింది. అందుకే 'డాలర్ డ్రీమ్స్' సినిమాలు వస్తున్నాయి. ఇంతవరకు ప్రపంచంలో ఏ దేశంలో చూసినా నేను సంపాదించింది చాలు అనే మంచి పెట్టుబడిదారుడు, భూస్వామి ఒక్కడైనా ఉన్నాడా? కుక్కలు కుక్కలనే కంటాయి, పిల్లులు పిల్లులనే కంటాయి, డబ్బు డబ్బునే కంటుంది. అది దాని స్వభావం. వద్దనుకుంటే బ్రహ్మాండం మరోసారి బద్దలౌతుంది. డబ్బు సంపాదించే యావలో పెట్టుబడిదారులకు నైతిక విలువలు మహా చిరాకు కలిగిస్తాయి. అందుకే వాటిని ఏడు నిలువుల లోతున పాతేస్తారు.

మెక్‌డోనాల్డ్ విక్రయించే హ్యాపీ మీల్స్ ఆరోగ్యానికి తోడ్పడేదేమీ లేకపోగా హాని కలిగిస్తుంది. దానికి తోడు హ్యాపీ మీల్స్‌తో పాటు బొమ్మలు ఉచితం అనే వాణిజ్యప్రకటనలతో ప్రభావితులు కాని పిల్లలెందరుంటారు. నిజానికి బొమ్మలు ఉచితంగా ఇచ్చేట్లయితే మీల్స్‌తో లింకెందుకు?

అమెరికాలో పిల్లలకు సోడా, ఫాస్ట్ ఫుడ్స్, ఇతర ఆహార పదార్థాలను విక్రయించేందుకు 2006లో 160 కోట్లడాలర్లను మార్కెటింగ్ ఖర్చు చేశారు. మీల్స్‌తో పాటు 120 కోట్ల పిల్లల బొమ్మలను అమ్ముకున్నారు. మెక్‌డోనాల్డ్ హ్యాపీమీల్స్‌తో పోల్చితే మనకు వీధుల్లో అవ్వ కాల్చి ఇచ్చే మొక్కజొన్న పొత్తు ఎంతో పోషక విలువలు కలిగినది. మరి ఆ అవ్వ ఎక్కడ పోలీసోడు వచ్చి వెళ్లి పొమ్మంటాడో అని చూస్తుందా మార్కెటింగ్ మెళకువలపై దృష్టి పెడుతుందా? అయినా మన పిచ్చిగాని తక్కువ ఫీజు ఉన్న స్కూళ్లలో పిల్లలను చేర్చితే ఎక్కడ తమ ప్రెస్టేజ్‌కు భంగం కలుగుతుందో అని చూసుకొనేవారు రోడ్డు మీద అవ్వ ఒకవేళ బొమ్మలు ఫ్రీగా ఇచ్చినా మొక్కజొన్న పొత్తులు కొంటారా? తమ పిల్లలను కొననిస్తారా?

గంటల తరబడి టీవీలు చూసే పిల్లల్లో ఊబకాయం వేగంగా పెరిగిపోతోందని ఇంతకు ముందే వెల్లడైంది. తరుణవయస్కులలో అదనంగా చూసే ప్రతి ఒక గంట కార్యక్రమాలకు రెండుశాతం ఊబకాయం బోనస్‌గా టీవీ ఇస్తోందట. కొత్తేమిటంటే టీవీ చూడటం కంటే టీవీలో వచ్చే కార్యక్రమాలు, వాణిజ్య ప్రకటనలు మరింత ప్రమాదకరంగా మారుతున్నాయన్నది తాజా పరిశోధన సారం. అనారోగ్యకరమైన ఆహార ప్రకటనలకు ప్రభావితమై వాటిని తీసుకున్నవారికి జీవితంలో ఊబకాయంతో పాటు సకల రోగాలూ పలకరించిపోతున్నాయట. అందుకే వ్యాధినిరోధక చర్యలు తీసుకోవాలని అమెరికా సర్కార్ నిర్ణయించింది. పిల్లల్లో ఊబకాయం వచ్చిన వారిపై పరిశోధన చేశారు. టీవీల్లో వచ్చిన 'నాణ్యమైన చిరుధాన్య ఆహార పదార్థాలనే' వారు తిన్నారు. అయితే నేతిబీరలో నెయ్యిలాగా అసలు వివరాల్లోకి వెళితే వాటిలో ఉండాల్సిన దానికంటే 85శాతం పంచదార, 60శాతం సోడియం, 65శాతం తక్కువ పీచుపదార్థాలు ఉన్నాయట. కొన్ని ప్రకటనల్లో మా ఉత్పత్తి 90శాతం కొవ్వు లేనిది అని చెబుతారు. అంటే పదిశాతం ఉన్నట్లే కదా. అసలు విషయం ఏమంటే ఆ పదిశాతం ఏ ప్రమాణాల ప్రకారం చూసినా ఎక్కువే. సున్నా (జీరో) కొలెస్ట్రాల్, కొవ్వు, పంచదార, ఒక గ్లాసులో ఇరవై నిమ్మల వంటివన్నీ వినియోగదారులను తప్పుదారి పట్టించేవే. ఖాద్య తైలాల్లో ఇలాంటి బురిడీ ఎక్కువ. చాలా మంది వివరాలను చదవరు. చదివినా ఒక పట్టాన అర్థం కాదు. ఆలివ్ ఆయిల్‌లో ఖాద్య తైలాలు, నెయ్యిలో వనస్పతి, మైదాలో పిండి, కాఫీలో చికోరి కలపటం వినియోగదారులను తప్పుదారి పట్టించటమే. మరి ఇలాంటి వాటితో తయారైన వాటి గురించి పత్రికలు ముద్రిస్తే, టీవీలు ప్రసారం చేస్తే వాటిని అర్థం చేసుకొనే వివేచన పిల్లలకు ఉంటుందా? మీడియాకు సామాజిక బాధ్యత లేదా?

చివరగా ఒక్క ముక్క. చదువుకోక ముందు ఒకబ్బాయి పెసలను పెసలనే పిలిచేవాడు. చదువుకున్న తరువాత గ్లామర్‌గా ఉంటుందని పెషల్ అని ప్రారంభించాడట. అలాగే గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్...... ఈ అంతులేని జాబితాలో గ్లామరైజేషన్ కూడా చేరి పోయింది. దీం దుంపతెంచా. ఎవరినీ వదలటంలా. పల్లెల నుంచి పట్టణాలకు వచ్చిన వారు ఆవకాయ చద్దన్నం తినటానికి చేతిని ఉపయోగిస్తే ఎక్కడ పరువుపోతోందో అని ఫోర్కులు, స్పూన్లు వాడుతూ తినలేక ఇబ్బంది పడుతున్నారు. ఇదైతే ఫరవాలేదు, చివరకు అటూ ఇటూ చూసి వాటిని పక్కన పడేస్తారు. చేయకూడనిదేమంటే అన్ని పోషకవిలువలున్న సంప్రదాయ ఆహారాన్ని వదిలి సకల రోగ ఫాస్ట్‌ఫుడ్‌లను తిని ఉన్న ఆరోగ్యం చెడగొట్టుకోకూడదు. ఆ ఫాస్ట్‌ఫుడ్లు తిని ముఖం మొత్తిన పశ్చిమదేశాల వారు ఇప్పుడు సంప్రదాయ ఆహారం కోసం మొహంవాచి ఉన్నారట.

- సత్య

చూద్దామా


గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్


బెర్న్ నగరం

క్లాక్ టవర్

మంచు కొండల మధ్య...

ఎటు చూసినా పర్వతాల మయం. వాచీలకు, చాక్‌లెట్లకు ప్రసిద్ధి పొందిన దేశం. ఆ దేశం శాంతికి మారు పేరు. అందుకే ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థల కార్యాలయాలూ అక్కడే ఉన్నాయి. హాలిడే స్పాట్ అనగానే కాస్త కలిగిన వారికి గుర్తొచ్చేది ఆ దేశమే. హాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు చాలా సినిమాల్లో ఆ దేశ దృశ్యాలే కనిపిస్తాయి. ఒకవైపు వివిధ సంస్థల సమావేశాలతోనూ, మరోవైపు సందర్శకుల సందడితోనూ ఎప్పుడూ కోలాహలంగా ఉండే ఆ దేశం స్విట్జర్లాండ్. మరి ఆ దేశ విశేషాలేంటో ఈ వారం చూద్దాం.


గ్రాస్‌మన్‌స్టర్ చర్చి

ఆ దేశాన్ని ఒక్కసారి చూస్తే జీవితాంతం మరిచిపోలేని అనుభూతులు మిగులుతాయంటారు. అందుకేనేమో యూరప్ వాసులు కొంచెం విరామం దొరికిందంటే చాలు స్విట్జర్లాండులో వాలిపోతుంటారు. అదిప్పుడు ప్రపంచమంతటా వ్యాపించింది. పర్యాటకుల వల్ల ఈ దేశం అధిక ఆదాయమే పొందుతోంది.

స్విట్జర్లాండులో 60 శాతం భూభాగం పర్వతాల మయం. మధ్య, దక్షిణ ప్రాంతాల్లో ఆల్ప్స్ పర్వతాలు, ఈశాన్య ప్రాంతంలో జురా పర్వతాలు. ఈ రెంటి నడుమ అనేక నదులు, లోయలు ఉన్నాయి. ఎక్కువ భాగం పర్వతాల మయం కావడం వల్ల ఇక్కడ పంటలు పండడం తక్కువే. అందుకే ఎక్కువ జనాభా నగరాల్లోనే నివసిస్తుంటారు. ఫ్రాన్స్, జర్మనీ, లెచ్టెన్‌స్టెయిన్, ఆస్ట్రియా, ఇటలీ ఈ దేశ సరిహద్దు దేశాలుగా ఉన్నాయి. ఫ్రెంచ్, జర్మన్, ఇటాలియన్ అక్కడి అధికారిక భాషలు. ఇక్కడి కరెన్సీ స్విస్ ఫ్రాంకులు. ఇది యురోపియన్ యూనియన్‌లో భాగం కానప్పటికీ ఇక్కడ ధరలన్నీ యూరోలలోనే ఉంటాయి.

రైలు మార్గాలే ఆధారం

పర్వత ప్రాంతాల రైల్వేల మీద స్విట్జర్లాండు ఆధారపడినంతగా మరే దేశమూ ఆధారపడలేదు. కొండల మీద నివసించే ప్రజలకు పాలు, కూరగాయలు వంటి నిత్యావసర వస్తువులను పైకి తీసుకెళ్లాలన్నా, వారు కిందికి రావాలన్నా రైళ్లే ఆధారం. మోరిట్జ్, జెర్మెట్‌ల మధ్య నడిచే గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం ఓ మధురమైన జ్ఞాపకం. ఎనిమిది గంటలకు పైగా సాగే ఈ ప్రయాణంలో 290 బ్రిడ్జిలు, 90కి పైగా గుహలు... చెప్తుంటేనే వళ్లు పులకరిస్తుంది. ఇంక చూస్తే గాలిలో తేలిపోతున్నట్టుంటుంది.

రాజధాని నగరం బెర్న్

ఆరె నది తీరాన ఉన్న ఈ నగరంలో అత్యున్నత న్యాయస్థానం, పార్లమెంటు, జాతీయ గ్రంథాలయం, ఇంకా అనేక ప్రముఖ కార్యాలయాలున్నాయి. ఇక్కడి రైల్వేస్టేషన్ దగ్గరలోని 'బేర్ పిట్'లో వివిధ రకాల ఎలుగుబంట్లను మనం చూడొచ్చు. అవి 16వ శతాబ్దం నుంచీ ఇక్కడ ఉన్నాయట. వాటిని చూస్తుంటే సమయమే గుర్తుకు రాదు. ఇక్కడ 1530లో రూపొందించిన క్లాక్ టవర్ ఉంది. ఇందులో ఖగోళ సంబంధ లెక్కలు కూడా తెలుసుకోవచ్చు. ఇక్కడి భూగర్భ రైల్వే మార్గం ఎంతో పరిశుభ్రంగా, విశాలంగా, ఆకర్షణీయంగా ఉంటుంది. ఐన్‌స్టీన్ నివసించిన భవనం ఈ నగరంలోనే ఉంది.

జ్యూరిచ్

స్విట్జర్లాండులో అతి పెద్ద పట్టణం కళలకు నిలయమైన జ్యూరిచ్. ఇది చిత్రకళ, శిల్పకళలకు పెట్టింది పేరు. బెర్న్, జ్యూరిచ్ నగరాల్లో ఆసియా వంటకాలు ఎక్కువగా లభిస్తాయి. అందులోనూ ముఖ్యంగా భారతీయ వంటలు ఉంటాయి. ఫ్రెంచ్, ఇటాలియన్ వంటకాలకు ప్రసిద్ధి ఇక్కడి హోటళ్లు.

ఇక్కడ బస్సులు, రైళ్లు(ట్రామ్‌లు) ముఖ్య రవాణా సాధనాలు. అవి సమయపాలనను కచ్చితంగా పాటిస్తాయి. ప్రతి స్టాపులోనూ టికెట్లు ఇవ్వడానికి ఆటోమెటిక్ యంత్రాలుంటాయి. 'జ్యూరిచ్ కార్డు' కొంటే పట్టణమంతా ఉచితంగా చుట్టేయొచ్చు. దాంతో బస్సు, రైలు, బోటు ఎందులోనైనా ప్రయాణం ఉచితం. దీంతో 46 మ్యూజియంలలోకి ప్రవేశం కూడా ఉచితమేనట. ఇక్కడ పరిశుభ్రత కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది. విశాలమైన రోడ్లు, మధ్యమధ్యలో అలసట తీర్చుకునేందుకు బెంచీలు ఉంటాయి. అక్కడ మౌంట్ పిలాటిస్, మంచు పర్వతాలు ఎంతో అందంగా ఉంటాయి. సాయంత్ర వేళలో విద్యుత్ దీపాల కాంతులలో మిలమిలా మెరిసే ఆ నగర సౌందర్యం చూడాల్సిందే. ఫ్రామన్‌స్టర్, గ్రాస్‌మన్‌స్టర్ చర్చిలు జ్యూరిచ్‌లో ముఖ్యంగా చూడాల్సినవి. ఫ్రామన్‌స్టర్ చర్చిలో స్టెయిన్డ్ గ్లాస్ కిటికీల మీద ఉండే పెయింటింగులు, గ్రాస్‌మన్‌స్టర్‌లో ఉండే భారీ టవర్లు ఎంతగానో ఆకర్షిస్తాయి.

ఎత్తైన రైలు ప్రయాణం

ప్రపంచంలో ఎత్తైన రైలు ప్రయాణం చేయాలంటే ఆ పర్వతాలలోనే సాధ్యం. సముద్రమట్టం నుంచి దాదాపు 11,333 అడుగుల ఎత్తు. అవే జంగ్‌ఫ్రా, ఐగర్, మోంచ్ పర్వతాలు. ఇవి అత్యంత సుందరమైనవి కూడా. పర్వత దిగువ ప్రాంతం నుండి మొదలయ్యే ఈ ప్రయాణం మంచు పర్వతాల నడుమ లోయల గుండా సాగుతుంది. ఆ విధంగా ప్రయాణిస్తూ జంగ్‌ఫ్రాజోక్ స్టేషన్‌కు చేరుతున్నప్పుడు ఆ ప్రకృతి దృశ్యాలను చూస్తుంటే కలిగే అనుభూతి ఎంత వర్ణించినా తక్కువే అవుతుంది. జంగ్‌ఫ్రాజోక్‌లో ఐస్ ప్యాలెస్ ఉంది. ఆ ప్యాలెస్‌లో ప్రదర్శించే మంచు కళాఖండాలు చూపరులను ఎంతగానో ఆకర్షిస్తాయి.

ట్రాన్స్‌పోర్టు మ్యూజియం

నిజమైన స్విట్జర్లాండుకు నిలువెత్తు సాక్ష్యం చారిత్రంగా ప్రసిద్ధి చెందిన ల్యూసెర్న్ నగరం. అక్కడి నదులు, సరస్సులు, పర్వతాలు, కట్టడాలు, ఆల్ఫైన్ పర్వత పల్లెలు సందర్శకులను ఎంతగానో అలరిస్తాయి. ఇక్కడ సందర్శకులు అమితంగా ఇష్టపడే ప్రదేశం ట్రాన్స్‌పోర్ట్ మ్యూజియం. ఇందులో విమానాలు, రైళ్లు... ఆటోమొబైల్ వాహనాలు ఇలా అన్నీ ఉంటాయి. ఈ మ్యూజియంలో ఒక 3డి చిత్రం ప్రదర్శిస్తారు. అది చూపరులను గాలిలో, నీటిలో, రోడ్డు మీదా ప్రయాణింప చేసి, అన్ని ప్రదేశాలనూ చూపినట్లు భ్రమింపజేస్తుంది. ఇక్కడి సరస్సులో రియస్ నదిలో బోటింగ్ ఎంతో బాగుంటుంది. ఇక్కడ వివిధరకాల పళ్లు, కూరగాయలు కనిపిస్తాయి.

ఎత్తైన పర్వతశిఖరం

ఆల్ప్స్ పర్వత శ్రేణుల్లో ఎత్తైన శిఖరం మెట్ హార్న్. దీని ఎత్తు 4,473(4,700) మీటర్లు. ఇది ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఇది జెర్మెట్‌లో ఉంది. పర్వతారోహకులకు ఇది స్వర్గధామం. ప్రపంచ నలుమూలల్లోని పర్వతారోహకులను ఇది ఆకర్షిస్తుంది. సంవత్సరమంతా ఇక్కడ స్కైయింగ్, పర్వతారోహణం జరుగుతూనే ఉంటాయి. జెర్మెట్ అందాలను పూర్తిగా తిలకించాలంటే నడకే మేలట. శిఖరంపైకి ఎక్కాలంటే కేబుల్ కారు ఎక్కాలి. అది శిఖరానికి కొంచెం దిగువకు తీసుకెళ్లి ఆగుతుంది. అక్కడి నుంచి పైభాగానికి లిఫ్టులో వెళ్లాలి. అది యూరప్‌లోనే అత్యంత ఎత్తైన లిఫ్టు.

అంతర్జాతీయ నగరం

స్విట్జర్లాండులో మూడో అతిపెద్ద నగరం జెనీవా. దాదాపు 200 వందల దేశాల నుంచి వచ్చిన వారు ఇక్కడ నివసిస్తుంటారు. అందుకే ఈ నగరాన్ని అంతర్జాతీయ నగరమంటారు. ఇక్కడ నివసించే ప్రతి ముగ్గురిలో ఒకరు విదేశీయులు. పీటర్ కెథెడ్రల్, యునైటెడ్ నేషన్స్ బిల్డింగులు... ఒక్కో భవన నిర్మాణశైలి ఒక్కో విధంగా చాలా అద్భుతంగా ఉంటుంది. ఇక్కడి మ్యూజియంలు, ఆర్ట్‌గ్యాలరీలు సందర్శకులకు కనువిందు చేస్తాయి. అక్కడ కాలాలతోపాటు తిరిగే గడియారం 'ఫ్లోరల్ క్లాక్'ను తప్పక చూడాలి. దాన్ని దాదాపు 6,500 మొక్కలతో రూపొందించారు. పర్యాటకులు ఇక్కడ ఫొటోలు ఎక్కువగా తీసుకుంటారు. ఇక్కడ పర్యాటకులను మరింతగా ఆకర్షించేది వాటర్ ఫౌంటెయిన్. ఇది నౌకాశ్రయం పక్కనే ఉంటుంది. ఈ ఫౌంటెయిన్ 459 అడుగుల ఎత్తు ఉంటుంది. దీన్ని 'ఈఫిల్ టవర్ ఆఫ్ జెనీవా' అంటారు.

శత్రువుల రాకను పసిగట్టేందుకు 11వ శతబ్దంలో కట్టిన చిల్లాన్ రాజసౌధం పర్యాటకులను ఆకట్టుకునే మరో ప్రదేశం. ఇది జెనీవా సరస్సును ఆనుకుని ఉంటుంది. ఈ కోట ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. దీని నిర్మాణ శైలిలో స్విట్జర్లాండ్ సంస్కృతి కనిపిస్తుంది.

కేబుల్ కార్లలో ఎత్తైన శిఖరానికి తీసుకెళ్లే క్రేన్స్ పట్టణం మరో ఆకర్షణ. ఈ శిఖరం ఎత్తు 7,000 అడుగులుంటుంది. ఆ శిఖరాన్ని ఎక్కేందుకు పర్యాటకులు క్యూ కడుతుంటారు. అలా కేబుల్ కార్లలో పైకి వెళ్లినవారు తిరిగి రైళ్లలో కిందికి వస్తారు. తిరిగి వస్తుంటే రైలు కిందికి జారిపోతుందా అనిపించే ఆ ప్రయాణం మధురానుభూతిని మిగులుస్తుంది. అక్కడికి దగ్గరలోనే టిట్లిస్ మంచు కొండ ఉంది. అది దాదాపు 10,000 అడుగుల ఎత్తుంటుంది. ఇక్కడ కూడా కేబుల్ కార్లలో కొండల మీదుగా ప్రయాణం. మంచుతో కప్పబడిన ఆ ప్రదేశాలు



చిల్లాన్ రాజసౌధం

పర్యాటకులను ఆనందడోలికల్లో విహరింపజేస్తాయి. అక్కడికి కొంచెం దూరంగా ఒక కొండ మీద స్కైయింగ్, స్కేటింగ్ చేస్తూ ఉంటారు. ఆ కొండపై ఓ హెలికాప్టర్ నిఘా ఉంటుంది. ఆ కొండపై తప్పిపోయిన వారి ఆచూకీ కనుక్కోవడానికి దీన్ని ఏర్పాటు చేశారు.

ఇంటర్‌లేకిన్ క్రేన్స్, బెర్న్‌లకు మధ్యనున్న పట్టణం. దాదాపు 900 మెట్లుండే జలపాతం గ్రీన్‌వార్ట్‌లో ఉంది. రెండు పర్వతాల మధ్యన్ను చెట్ల కాండాలనే మెట్లలా చేశారు. ఆ మెట్లు ఎక్కి జలపాత సౌందర్య దృశ్యాలను మనం చూడొచ్చు. అక్కడికి దగ్గరలోనే మెరింగన్ జలపాతం ఉంది. అంత ఎత్తు నుంచి వేగంగా పడుతున్న స్వచ్ఛమైన నీరు, ఆ నీటి శబ్దం చూపరులను ఎంతగానో ఆకర్షిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన డిటెక్టివ్ పాత్రధారి షెర్లాక్ ఇక్కడే మరణించాడు. ఆయన బొమ్మను చెక్కతో చేసి ఇక్కడ ఉంచారు. అయితే దానికి తల వుండదు. అక్కడికి వెళ్లినవారు దాని వెనక నిల్చుని మొండెం పైన తమ తల వుంచి ఫొటోలు తీసుకుంటారు.

ఇలా చెప్పుకుంటూ పోతే స్విట్జర్లాండులోని ప్రతి ప్రదేశమూ ఓ అద్భుతమే. భోజనం విషయానికి వస్తే బ్రెడ్, కూరగాయలు, పండ్లు, పాలఉత్పత్తులు, సముద్ర ఉత్పత్తులు, మాంసం ఎక్కువగా వాడతారు. ఇక్కడ వేసవిలో అంత ఎక్కువగా ఉష్ణోగ్రతలు ఉండవు. కానీ చలికాలంలో మాత్రం చలి చాలా ఎక్కువే. అయితే మిగతా దేశాలతో పోలిస్తే స్విట్జర్లాండు ఖరీదైనదనడంలో సందేహం లేదు. ★

ట్రాన్స్‌పోర్టు మ్యూజియం



ఫ్లోరల్ క్లాక్

కొత్త పుస్తకాలు

అక్టోబరు విప్లవంలో
మహిళలు-క్యాథీ పోర్టర్, పేజీలు-72,
ధర-రు 20/-, ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌస్,
1-1-187/1/2, చిక్కడపల్లి,
హైదరాబాద్-20.
ఫోన్: 27660013.

మహిళా ఉద్యమ మార్గదర్శి

మహత్తర రష్యన్ విప్లవం ప్రపంచ చరిత్రగతినే మార్చివేసింది. సమాజంలో సగభాగంగా వున్న మహిళలు అంతటి మహావిప్లవంలో తప్పనిసరిగా పెద్ద పాత్ర నిర్వహించి వుంటారు. కాని దాని గురించి సవివరమైన రచనలు అరుదు. అటువంటి అరుదైన రచనల్లో ఒకటి క్యాథీ పోర్టర్ రచించిన 'అక్టోబర్ విప్లవంలో మహిళలు'.

ఆనాటి విప్లవంలో మహిళలు వేలు లక్షల సంఖ్యలో పాల్గొన్నారు. వారంతా భిన్న వయోగ్రూపులకు చెందినవారు, రకరకాల వృత్తులకు చెందినవారు. పట్టణాలలో కార్మిక మహిళలు, పేదకార్మికుల భార్యలు, వీరితోపాటు విద్యావంతులు, మేధావులు, మరోవైపున గ్రామీణ ప్రాంతాలలో తమ భర్తలు యుద్ధరంగానికి వెళ్లడంతో నికృష్టంగా బతుకు వెళ్లదీస్తున్న మహిళలు ఫ్యూడల్ భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో చురుకైన పాత్ర వహించారు. వీరు పురుషులకు సహాయకులుగానే కాకుండా స్వయంగా నాయకత్వ స్థానాలలో వుండి ఉత్తేజకర పాత్ర పోషించిన తీరు ఈ పుస్తకం మనకు చెప్తుంది. ప్రధానంగా ద్విముఖదోపిడీకి గురవుతున్న మహిళలు కార్మికవర్గ ఉద్యమాలలోను, విప్లవంలోను పాల్గొంటూ తమ ప్రత్యేక సమస్యల పరిష్కారానికి సైతం పోరాటం సల్పిన తీరును తెలుపుతుంది.

మొత్తంగా ఈ పుస్తకం అక్టోబరు విప్లవానికి ముందు, విప్లవంలోను, విప్లవం అనంతరం తొలి సంవత్సరాలలో మహిళల పాత్ర గురించి స్థూలంగా వివరిస్తుంది. ప్రత్యేకించి విప్లవోద్యమంలో భాగస్వాములైన వారి గురించి, అనంతర కాలంలో బోల్షివిక్ పార్టీతో చురుకైన పాత్ర వహించిన వారి గురించి మాత్రమే తెలియచేస్తుంది. విప్లవకాలంలో మొత్తం మహిళల-విభిన్న వర్గాలు, సెక్షన్ల మహిళల స్థితిగతుల్లో వచ్చిన మార్పులను మాత్రం స్పృశించదు. అప్పుడు ఈ పుస్తకం సమగ్రతను సంతరించుకునేది. అంతేకాకుండా విప్లవం కుదుటబడిన తర్వాత రష్యాలో లేదా సోవియట్ యూనియన్‌లో మహిళలు సాధించిన అభ్యున్నతి గురించికాని, వారు సాధించిన విజయాల గురించికాని, ఊహించలేనంతగా మారిన వారి స్థితిగతుల గురించిగాని వివరించదు. అప్పుడే సోవియట్ మహిళల చిత్రణ పూర్తవుతుంది. అది తెలిస్తే కాని పెట్టుబడిదారీ వ్యవస్థ పునరుద్ధరించబడిన నేటి రష్యాలో మహిళల దుస్థితి తీవ్రతను అంచనా వేయలేము. ఏదేమైనప్పటికీ ఈ పుస్తకం ప్రస్తుత మహిళా ఉద్యమాలకు, ప్రత్యేకించి శ్రామిక మహిళల ఉద్యమాల నిర్వహణకు ఎంతగానో ఉపయోగపడుతుంది. మహిళా సంఘాలలో పనిచేస్తున్నవారితోపాటు సాధారణ మహిళలు, ప్రగతి శీలురైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకం ఇది.

- స్నేహ

విషయం మంచిదే.. కానీ...

రుధిర జ్యోత్స్న
కె. ప్రవీణ రెడ్డి
వెల- 60/-
ప్రతులకు :
విశాలాంధ్ర అన్ని బుక్‌షాపుల్లో



స్వాములు, బాబాలు మహిమల పేరిట ప్రజల్ని మోసగిస్తున్న విధానం, ట్రస్టుల పేర ఎకరాలు, కోట్లు వెనకేసుకుంటున్న వైనం ఇవన్నీ నేడు సామాన్య మానవుడికి కూడా అర్థమైపోతున్న విషయాలు. అయినా వీరి ఆగడాలు కొనసాగుతూనే వున్నాయి. ప్రజల అజ్ఞానం, మూఢనమ్మకాలను తమ బతుకు తెరువుగా మల్చుకోవడమే వారి అసలైన మహత్యం. ఈ నేపథ్యాన్నే కె. ప్రవీణరెడ్డి 'రుధిర జ్యోత్స్న' నవలగా మలిచారు. ప్రయత్నం అభినందనీయం. కథలో భాగంగా అన్య మతస్థునితో ప్రేమ, వివాహం చూపించారు. అది సైతం ప్రశంసనీయం. నవల కనుక కొన్ని విషయాలు సినిమాటిక్‌గా అనిపించడం సహజం. ప్రేమ పేరిట అమాయకులను వంచించి మోసంచేయడం, అధికార దుర్వినియోగం, అమ్మాయిలను అవసరానికి వాడుకోవడం వంటివి విఘ్నేష్ పాత్ర ద్వారా చెపితే, అతివలందరూ అమాయకులు కాదని, అన్యాయం తలపెడితే తలవంచి ఊరుకోకుండా చీల్చిచెండాడే కాళికలూ వుంటారని అమూల్య పాత్ర చెప్పింది. మీనాక్షి పాత్ర ద్వారా మానసిక సంఘర్షణ బాగా చూపించారు. అన్యాయాన్ని సహించలేక కట్టుబాట్లను ఎదిరించి మీనాక్షి స్వేచ్ఛావాయువులు పీల్చిన వైనం బాగుంది. అమాయకురాలైన ఫాతిమా పాత్ర చదువరుల సానుభూతి పొందుతుంది. స్వామీజీలను గుడ్డిగా నమ్మి జీవితాన్ని నాశనంచేసుకునే రేఖ లాంటివారు, త్రిశంకుస్వర్గంలో జీవిస్తూ, మరెందరినో దారుణ యజ్ఞానికి సమిధలుగా మారుస్తూ చివరికి తానే సమిధగా మారే సునీత పాత్ర ఎందరికో గుణపాఠం.

ఇందులో క్రికెట్ బెట్టింగులు, మ్యాచ్‌ఫిక్సింగులు, డ్రగ్స్... ఎన్నో ఈ నవలలో ఉపకథల్లా సాగుతాయి. తీసుకున్న అంశం ఆసక్తికరమైనదైనా మరీ ఎక్కువ అంశాలను జతచేయడంవల్ల నవల చిక్కదనం లోపించింది. సమాజంలో వున్న విషయాలన్నింటినీ చూపించేద్దామన్న తాపత్రయంలో పడి పాఠకుల సహనానికి పరీక్షపెట్టారు. విషయం బాబాలు కదాని మరీ ఎక్కువ ఉపదేశాలిస్తే నేటి పాఠకులకు వినే ఓపిక లేదనే విషయాన్ని రచయిత్రి విస్మరించినట్లున్నారు. 'మంది ఎక్కువైతే మజ్జిగ పలచన అయినట్లు' నవల కలగాపులగంగా తయారైంది. అందుకే ఆసక్తికరంగా చదివించలేకపోయింది.

కథకైనా, నవలకైనా, దేనికైనా సరే తీసుకున్న అంశం ఆసక్తికరంగా వుంటే సరిపోదు. అది పాఠకులకు చేరేలా చెప్పే విధానంలోనే విజయం దాగుంటుంది. అది మరిచిపోతే ఎన్ని మసాలాలేసి రుబ్బినా... ఎంత శ్రమపడినా అంతా వృధా!!

- కె. అరుణ

ప్రాణ జల

అసలే మండుటెండలు. ఆపైన నీటి కొరత. మనుషులైతే డబ్బులు పోసైనా కొనుక్కుని తాగుతారు. మరి నోరులేని ప్రాణుల దాహార్తి తీరేదెలా? ఎక్కడైనా ఒక చుక్క నీరు దొరకకపోతుందా అని ఒళ్లంతా కళ్లు చేసుకొని చూడక తప్పదు. నీళ్ల ట్యాపులు, చేతి పంపులు, గుంటలు, చెరువులు... ఎక్కడబడితే అక్కడ దాహార్తిని తీర్చుకుంటున్న ఈ ప్రాణులే అందుకు సాక్షి. మండుటెండలో మైళ్లకు మైళ్ల దూరాలు నడిచి, ఎగిరి పిడచకట్టుకుపోయిన నాలుకను తడుపుకుంటుంటే... ఎంత హాయిగా వుంటుందో కదా! చిన్ని ప్రాణం లేచొచ్చినట్టవుతుంది. అలా ఆ అమృతధార మెల్లగా చల్లగా గొంతులో జారాక కొత్త శక్తితో తిరిగి బయలుదేరతాయి మూగ జీవాలు. ఆ అద్భుత దృశ్యాలే మీ ముందున్న చిత్రరాజాలు. ఆస్వాదించండి మరి!

బుద్ధిమతి

ఓ చిన్న గ్రామంలో బుద్ధిమతి అనే ఆమె నివసిస్తూ ఉండేది. బుద్ధిమతి పేరుకు తగినట్టే బుద్ధిమంతురాలు, పనిమంతురాలు, మంచితనం కలది. ఆమె భర్త కన్నా చాలా తెలివైనది. ఆమె భర్త పేరు విష్ణురావు. వృత్తి పౌరోహిత్యం. పురోహితుడిగా అతడు గుళ్లో పూజలు చేస్తూ వచ్చిన కొద్దిపాటి సొమ్ముతో కుటుంబాన్ని నెట్టుకొచ్చేవాడు. అతి కష్టం మీద ఒక్క పూట భోజనంతోటే ఆ ఇంటివారు సంతృప్తి పడేవారు. కొన్నిసార్లు అతడి సంపాదన ఒక్కపూట భోజనానికి కూడా చాలేది కాదు. దాంతో అతను ఎంతో బాధపడేవాడు.

అయితే అతడు అతిథులను ఆదరించడం అంటే మాధవసేవగా భావించేవాడు. ఆ కారణంగా అతడు తను పేదరికంతో బాధపడుతున్నప్పటికీ స్నేహితులను, తెలిసినవారిని, ఇరుగుపొరుగువారిని, పొరుగువారి బంధువులను, పరిచయం ఏర్పడినవారిని భోజనానికి పిలిచేవాడు. కొన్నిసార్లు వీధిలో కనిపించినవాళ్లను కూడా భోజనానికి పిలుచుకు వచ్చేవాడు. అతడి ఉదార బుద్ధిని గమనించిన చాలా మంది అవసరం లేకున్నా, ఉచితంగా వచ్చే భోజనాన్ని ఎందుకు వదులుకోవాలన్న ఉద్దేశ్యంతో అతడి ముందు తాము ఆకలితో అలమటించిపోతున్నట్టు నటించేవాళ్లు. విష్ణురావు అతిథిని వెంట పెట్టుకొచ్చి వారికి భోజనం పెట్టమని బుద్ధిమతికి చెప్పేవాడు. బుద్ధిమతి తను కడుపు మాడ్చుకుని వచ్చిన వారికి భోజనం పెట్టి పంపేది. అయితే ఎన్ని రోజులు గడిచినా భర్తలో మార్పు రాకపోవడంతో అతనికి కుటుంబ పరిస్థితిని విడమరిచి చెప్పింది. ఇంటికి ఎవరినీ భోజనాలకు పిలుచుకురావద్దని బతిమిలాడింది. తమకే తినడానికి లేనప్పుడు ఇతరులకు ఎలా పెట్టగలమని అడిగింది. అతడి పద్ధతి మార్చుకొమ్మని వేడుకుంది. అయితే భర్త ఆమె మాటలను పెడచెవిన పెట్టాడు. రోజు విడిచి రోజు అతడు అక్కరలేని అతిథులను పిలుచుకొస్తూనే ఉన్నాడు.

బుద్ధిమతి తను పస్తులుండడమే కాకుండా తన బిడ్డల్ని కూడా పస్తులుంచవలసి వచ్చినందుకు లోలోన కుమిలిపోయేది. దీనికి ఏదైనా పరిష్కారం కనిపెట్టాలనుకుంది. ఎన్నో రాత్రుళ్లు నిద్రకు దూరమై ఈ సమస్య పరిష్కారానికి దారి వెతికింది. ఆమెకు ఓ ఆలోచన తట్టింది. తన ఆలోచనను అమలులో పెట్టడానికి అతిథుల కోసం కుతూహలంగా ఎదురు చూడసాగింది. అయితే ఆమెకు ఎక్కువ సమయం ఎదురు చూడవలసిన అవసరం లేకపోయింది. మరుసటి రోజు మధ్యాహ్నం విష్ణురావు ఇంటికి తిరిగి వచ్చాడు. అయితే అతను ఒక్కడే రాలేదు. తోకలా మరో వ్యక్తి అతడి వెంబడి ఊడిపడ్డాడు. ఇద్దరూ మంచి ఆకలి మీద ఉన్నారు. ఇంట్లోకి కాలు పెడుతూనే విష్ణురావు భార్యతో తొందరగా వడ్డించమన్నాడు.

బుద్ధిమతి నవ్వుతూ "భోజనం సిద్ధంగా ఉంది, మీరు స్నానం చేసి రాగానే వడ్డిస్తాను" అంది.

విష్ణురావు లోలోపల ఆశ్చర్యపడిపోయాడు. అనుకోని అతిథిని పిలుచుకువచ్చినందుకు భార్య కోప్పడకపోగా ఆనందంగా నవ్వుతూ స్నానం చేసి వస్తే భోజనం వడ్డిస్తాననడంతో అతడు ఆనందంతో పొంగిపోయాడు. అంతేకాక భార్య సంతోషంగా కనిపించడంతో మరింత ఆనందపడ్డాడు.

విష్ణురావు ఓ చాప పరిచి అతిథిని కూర్చోమని చెప్పి స్నానం చేయడానికి నదికి వెళ్లాడు. అతిథి హాయిగా చాప మీద బాసింపట్టు వేసుకుని సుష్టుగా చేయబోయే భోజనం గురించి ఆలోచిస్తూ కూర్చున్నాడు.

కాసేపటి తరువాత అతడికి వంటింట్లో నుంచి గిన్నెల చప్పుళ్లు, గరిటల శబ్దాలు వినిపించాయి.

కొద్దిసేపటి తరువాత బుద్ధిమతి అతిథి ఉన్న గదిలోకి వచ్చింది. గదిలో ఓ మూల భాగాన్ని చీపురుతో బాగా చిమ్మి ఆవు పేడ తెచ్చి అలికింది. తరువాత బాగా లావుగా ఉన్న దుడ్డు కర్రను తెచ్చి గదిమూలలో ఉంచింది. అటు తరువాత ఓ మట్టి ప్రమిదలోని వత్తిని వెలిగించి దుడ్డు కర్ర ముందు పెట్టింది. వండిన అన్నాన్ని, కొన్ని అరటి పళ్లను, పువ్వులను ఆ దుడ్డుకర్ర ముందు ఉంచి చేతులు జోడించి ముందుకు వంగి ప్రార్థించసాగింది. ఇదంతా చూస్తున్న అతిథికి ఏమీ అర్థం కాలేదు. ఇలాంటి పూజను అతడు ఎన్నడూ చూడలేదు. ఆమెకు పిచ్చేమో అనుకున్నాడు.

"ఏం చేస్తున్నారు?" అని అడిగాడు.

అయితే బుద్ధిమతి సమాధానం చెప్పకుండా మాట్లాడవద్దన్నట్టు చేత్తో సూచించి మళ్లీ పూజ మొదలెట్టింది. పూజ అయ్యాక అతిథి వైపు చూస్తూ "అయ్యా! మా వారు అతిథులను ఇంటికి తెచ్చిన ప్రతిసారీ నేను ఇలా దుడ్డుకర్రకు పూజ చేస్తాను" అని చెప్పింది.

అతిథి గుండె గుభేలుమంది. ఇలాంటి విచిత్రమైన పూజ చేయడానికి కారణం ఏమిటని అడిగాడు. దానికి సమాధానంగా

"అయ్యా! భోజనానికి వచ్చిన అతిథిని కర్రతో కొట్టడం మా ఆయనకు అలవాటు. అయితే అలా కొట్టడం పాపం. కనుక దేవుళ్లు నా భర్తను క్షమించడానికి నేను కర్రను పూజ ద్వారా పవిత్రం చేస్తున్నాను. ఇలా చేయడం వల్ల నా భర్త అతిథిని కొట్టడాన్ని దేవుళ్లు క్షమిస్తారని నేను నమ్ముతున్నాను" అని ఆమె అంది.

ఆ మాటలు వినగానే అతిథి గబుక్కున లేచాడు. అయితే బుద్ధిమతి చేతులు జోడించి

"అయ్యా! మా ఆయనకు ఉన్న పిచ్చి కొంచెమే. కానీ ఆయనకు అతిథులపై ప్రేమ అధికం. ఆ కారణంగా ఆయన అతిథిని మరీ ఎక్కువగా కొట్టడు. మీరు భయపడవలసిన పనిలేదు" అంది నవ్వుతూ.

ఆ మాటలు అంటుండగానే వచ్చిన అతిథి చప్పున ఇంటి బయటికి పరుగెత్తి గడప దగ్గర విడిచిన కాళ్లజోళ్లను చేత్తో పట్టుకుని వీధిలోకి పరుగు తీశాడు.

అదే సమయంలో విష్ణురావు స్నానం చేసి నది నుంచి తిరిగివస్తున్నాడు. అతిథి పరుగు తీయడం చూసి ఆశ్చర్యపోయాడు. ఏం జరిగిందని భార్యను అడిగాడు. అతిథి బట్టలు ఉతికే దుడ్డు కర్ర ఇవ్వమన్నాడని, ఉన్నది ఒకే కర్ర కాబట్టి తను ఇవ్వననడంతో అతను కోపంతో వెళ్లిపోతున్నాడని చెప్పింది.

భార్య అతిథిని బాధపెట్టినందుకు విష్ణురావు నుదురు కొట్టుకుని ఆమె చేతిలోంచి దుడ్డు కర్రను లాక్కుని అతిథిని ఆగమంటూ కేకలు పెడుతూ అతడి వెంట పడ్డాడు.

విష్ణురావు దుడ్డుకర్ర పట్టుకుని రావడం చూసిన అతిథి తనను కొట్టడానికే వస్తున్నాడనుకుని మరింత భయపడి ఆగకుండా పరుగుపెట్టాడు. కొద్ది క్షణాల్లోనే అతను విష్ణురావు కంటపడకుండా పారిపోయాడు.

విష్ణురావు ఇంటికి తిరిగొచ్చి అతిథి అడిగిన దుడ్డుకర్ర ఇవ్వనందుకు భార్యను బాగా తిట్టాడు. తరువాత భోజనం చేసి అంతా మరిచి బాగా నిద్రపోయాడు.

అయితే అతిథిగా ఆ ఇంటికి వచ్చిన బ్రాహ్మణుడు విషయం మరిచిపోలేదు. దారిలో కనిపించిన అందరి చెవిలోనూ విష్ణురావుకు కాస్తంత వెర్రని, ఇంటికి భోజనాలకు వెళ్లిన వాళ్లను దుడ్డుకర్రతో చావబాదుతాడని, కాబట్టి అతడి ఇంటికి ఎప్పుడూ భోజనాలకు వెళ్లద్దని చెప్పాడు. అతడి మాటలను అందరూ విశ్వసించారు.

దాంతో అప్పటి నుంచి విష్ణురావు ఆహ్వానాన్ని అంగీకరించడం మానేశారు.

బుద్ధిమతి తన యుక్తి పారినందుకు ఆనందించింది.

ఆ విధంగా బుద్ధిమతి అనుకోని అతిథుల బెడద నుంచి తన కుటుంబాన్ని రక్షించుకుంది.

-రంగనాథ రామచంద్రరావు